

నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1
సోమవారం 21 ఆగస్టు 2023

అండర్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన



బాలానగర్ : రాజాపూర్ మండలంలోని ఖానాపూర్ గ్రామంలో ఆదివారం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సహకారంతో ఎంపీపీ నిధులు రూ 4, లక్షల రూపాయలతో ఎంపీపీ సుశీల రమేష్ నాయక్ అండర్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మోహన్ నాయక్, సర్పంచ్ యాదమ్మ శేఖర్ గౌడ్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, రైతు సమన్వయ కమిటీ కన్వీనర్ నరసింహులు ,నరహరి, వెంకట్ రెడ్డి, ముస్తఫా లడ్డు,బీ శేఖర్, మహిపాల్ రెడ్డి, వార్డ్ నెంబర్ చెన్నయ్య,వినోద్ రెడ్డి , పీ. శేఖర్ , బీఆర్ఎస్ నాయకులు, స్థానిక సర్పంచు గ్రామస్తులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

రూ. 27 వేల వేతనం చెల్లించాలి

- స్కూల్ స్వీపర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న స్కూలు స్వీపర్లకు కనీస వేతనం రూ. 27 వేలు ఇవ్వాలని స్కూల్ స్వీపర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఘటన డిమాండ్ చేశారు. ఆదివారం హక్కుల సాధన కోసం వారు చేస్తున్న రిలే నిరాహార దీక్షలో 56 రోజుకు చేరింది. ధర్నా చౌక్ లో జరుగుతున్న నిరాహార దీక్ష శిబిరంలో ఆయన మాట్లాడుతూ మరణించిన వారి వారసులకు ఉద్యోగం ఇవ్వాలని, 60 సంవత్సరాలు నిండిన స్కూల్ స్వీపర్లకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు రిలే నిరాహార దీక్ష చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలకంగా స్కూల్ స్వీపర్లు పనిచేశారని విద్యాసంస్థలు విద్యార్థులు రోడ్లమీదకి రాకుంటే తెలంగాణ వచ్చేదా అని ప్రశ్నించారు. కనీస కోరికలు తీర్చకుండా రోడ్డున పడేసిన తెలంగాణ ప్రభుత్వం ఇకనైనా స్పందించాలని ఆవేదన వ్యక్తం చేశారు. ఇతరులకు అనుగుణంగా ప్రభుత్వం ఇస్తున్న 1623 లు వారం రోజుల కూరగాయలు కూడా రావని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం స్పందించి వెంటనే స్కూల్ సీపర్ల న్యాయమైన డిమాండ్‌లను తీర్చాలని డిమాండ్ చేశారు. పంచాయతీరాజ్ కమిషనర్ జోక్యం చేసుకొని స్కూల్ చీఫ్ వాళ్లకి అందరికీ న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని, లేదంటే కమిషనర్ ఆఫీస్ ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాలరాజు , నాగరాజు , బాలయ్య , యాదయ్య, వీరేష్, జయమ్మ , వరలక్ష్మి, ఆంజనేయులు , అలివేలు , కృష్ణయ్య , వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

గొడ్డు చాకిరి..!

- రెండో శ్రేణి ఏఎన్ఎంలపై వివక్ష
- పనిలో మల్టీపర్పస్ వేతనంలో కోతలు
- 16ఏళ్ల నుంచి విధులు నిర్వహిస్తున్న భద్రత కరువు

ప్రత్యేక రాష్ట్రం వస్తే బంగారు తెలంగాణలో తమ బతుకులు బాగుపడతాయని అనుకున్నాం. పనిభారం తగ్గి గౌరవమైన వేతనమిచ్చి రెగ్యులర్ చేస్తారని కలలు కన్నాం.. ఎంత పని ఒత్తడైనా 16 సంవత్సరాల నుంచి క్రమం తప్పకుండా విధులు నిర్వహిస్తున్నాం. అనేక ప్రభుత్వ రంగాల వారిని రెగ్యులర్ చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం రెండో ఏఎన్ఎం లను మర్చిపోయారు.పల్లె దవఖానాలో ప్రథమ చికిత్సలు నిర్వహిస్తున్న తమలను రెగ్యులర్ చేయాలని ఆరోగ్య సిబ్బంది తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నవ తెలంగాణ - మహబూబ్నగర్ ప్రాంతీయ ప్రతినిధి



గ్రామంలో ప్రథమ వైద్యురాలుగా ఆరోగ్య సేవలు అందిస్తున్న రెండో ఏఎన్ఎం లకు ఆదరణ కరువైంది. పల్లె దవఖానాల పేరుతో గొప్పలు చెబుతున్న పాలకులు రెండో శ్రేణి ఆరోగ్య మహిళ సిబ్బందిపై వివక్ష కనబరుస్తున్నారు. ముఖ్యంగా గ్రామాలలో చిన్నపిల్లలు మొదలుకొని వృద్ధుల దాకా వచ్చే ప్రతి వ్యాధికి చికిత్స అందిస్తున్నారు. ధనుర్వాతం ,కోరింత దగ్గు , పోలియో తదితర 12 రకాల వ్యాధులను గుర్తించి చికిత్స అందించేది రెండో శ్రేణి ఆరోగ్య కార్యకర్తలు. గర్భిణుల నమోదు చేయడం, కాన్పు చేసి కేసీఆర్ కిట్టు తో పాటు న్యూట్రిషన్ కిట్టు , ఐరన్ మాత్రలు ఖర్జూర బాక్సు హార్లిక్స్ తదితర కిట్టులను అందించి చంటిపిల్లలను ఆరోగ్యంగా తీర్చిదిద్దుతున్నారు. ప్రభుత్వాసుపత్రిలో సాధారణ కాన్పులు నిర్వహించడంలో వీరు ప్రముఖ పాత్ర పోషిస్తున్నారు. లెప్రసీ టీవీ ఎన్సీడీ గుండె జబ్బులకు వైద్యం అందించడమే గాక మాత్రలు ఇచ్చి వారి ఆరోగ్యాలను కాపాడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ ద్వారా ఆన్లైన్ సేవలు నిర్వహిస్తూ మెరుగైన వైద్యమే గాక సలహాలు, సూచనలు ఇస్తున్నారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు ద్వారా అనేక మందికి వైద్య సేవలు అందించారు. పాఠశాలలో ఐరన్ ఎన్ డీసీ ప్రోగ్రామ్స్ నిర్వహిస్తున్నాం. మలేరియా డెంగ్యూలపై అవగాహన కల్పిస్తారు. ముఖ్యంగా గ్రామాలలో డ్రై డే నిర్వహిస్తున్నారు. మానసిక రోగులను సైతం ఆరోగ్య వంతులుగా తీర్చిదిద్దుతున్నారు. వైద్య సేవలు అందించడమే గాక 32 రిజిస్టర్లను ఆన్లైన్ చేయాల్సి ఉంది. ఫోను ఉన్నా లేకున్నా.. బ్యాలెన్స్ ఉన్నా లేకున్నా .. వారికి సంబంధం లేదు. కొత్త యాప్ వచ్చినప్పుడల్లా పడే కష్టాలు వర్ణనాతీతం. యు విన్ పోర్టల్ ద్వారా మెసేజ్ ను అప్లోడ్ చేయాల్సి ఉంది. ఐ హెచ్ ఐ పీ లో సమాచారం పెట్టాల్సి ఉంది. రెండో శ్రేణి ఆరోగ్య సిబ్బంది సమ్మెలో ఉంటే 100 శాతం ఆన్లైన్ సేవలు ఎలా చేస్తారు ఇదంతా అధికారులు కుట్ర అని సిబ్బంది మండిపడుతున్నారు. ఇన్ని సేవలు చేసిన వీరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడంలో వివక్ష చూపుతున్నారని ఆరోగ్య సంఘ నాయకులు మండిపడుతున్నారు.

ఆరోగ్య సిబ్బంది గ ప్రత్యేక కోర్సులు చేసి విధుల్లో ఉన్నారు. 16 ఏళ్లుగా వీరు వైద్య వృత్తిని నమ్ముకొని బతుకుతున్నారు. అందరికీ ఎనిమిది గంటల పని దినాలు ఉంటే రెండో శ్రేణి ఆరోగ్య సిబ్బందికి మాత్రం 24 గంటలు పని చేయాల్సిందే. కోవిడ్ సమయంలోనూ ప్రాణాలకు తెగించి గ్రామీణ ప్రాంతాల్లో వైద్యం అందించారు. కొన్నిసార్లు సమాజం మమ్ములను దూరంగా పెట్టిన విధులు నిర్వహించారు. ప్రత్యేక నియామకాల ద్వారా విధులు నిర్వహిస్తున్న రెండో శ్రేణి ఆరోగ్య సిబ్బందికి రెగ్యులర్ చేయడానికి తిరిగి పరీక్ష ఎందుకని వారు ప్రశ్నిస్తున్నారు. మెడిసిన్ చేసిన వారినీ రెగ్యులర్ చేసి మహిళలను ఎందుకని విస్మరిస్తున్నారని వారు ప్రశ్నిస్తున్నారు.

మాపై ఎందుకు వివక్ష..?



నేను 16 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న. నాలుగు వేల వేతనం నుంచి పనిచేస్తున్న. మాపై పాలకులు వివక్ష చూపుతున్నారు. వీఆర్ఏ, ఆర్టీసీ కార్మికులను రెగ్యులర్ చేశారు. మమ్మల్ని ఎందుకు పట్టించుకోవడం లేదు.

- లక్ష్మీ నరసమ్మ, రెండో ఏఎన్ఎం కార్యకర్త

పని భారం పెంచారు..



మేము మనుషులమే. మాకు ఆత్మగౌరవం ఉంది. మహిళలు ప్రాణాలను లెక్కచేయకుండా విధులు నిర్వహించాం. అయినా మాపై ఎందుకు వివక్ష చూయిస్తున్నారు. చంటి పిల్లలు మొదలుకొని వృద్ధుల దాకా వ్యాధులను గుర్తించి వైద్యం అందిస్తున్నాం. గ్రామ మొదటి డాక్టర్ గా మేము పనిచేస్తూ ఉంటే రెగ్యులర్ చేయడం లేదు.

- మంజుల , రెండో శ్రేణి ఆరోగ్య కార్యకర్త

మాపై కక్ష కట్టారు..



మేము పల్లె దవఖానాలో సిబ్బంది లేకపోయినా అన్ని రకాల సేవలు చేస్తున్నాం. 32 రకాల రిజిస్టర్లు ఆన్లైన్ చేయాలని ఒత్తిడి చేస్తున్నారు. నెట్టు రాకపోయినా వినడం లేదు.. కష్టకష్టాలు కోర్చి విధులు నిర్వహిస్తే మమ్ములను రెగ్యులర్ చేయడం లేదు.

- జ్యోతి, రెండో శ్రేణి ఏఎన్ఎం నాగర్ కర్నూల్

రెండో ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలి..



16 ఏళ్లుగా పని చేస్తూ ఆరోగ్య గ్రామంగా తీర్చిదిద్దుతున్న ప్రభుత్వం విస్మరిస్తోంది. అత్యధిక పనిభారంతో విధులు నిర్వహిస్తున్న రెండో ఏఎన్ఎంలను వెంటనే రెగ్యులర్ చేయాలి. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి. పనిభారం తగ్గించి గౌరవప్రదంగా వేతనం చెల్లించాలి. ముఖ్యంగా చిన్నపిల్లలు మొదలుకొని వృద్ధుల దాకా అనేక ఆరోగ్య సమస్యలను పరిష్కరిస్తున్న పట్టించుకోక పోవడం దారుణం. వారం రోజులుగా చేస్తున్న సమ్మెను పట్టించుకోకపోవడం మరింత నిర్లక్ష్యంగా కనిపిస్తుంది. ఇప్పటికైనా ప్రభుత్వం పట్టించుకోకపోతే రెండో శ్రేణి ఆరోగ్య సిబ్బంది చేత ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం.

- పొదిల రామయ్య, సీఐటీయూ జిల్లా నాయకులు నాగర్ కర్నూల్

తండాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం : ఎంపీపీ



మిడ్జిల్ : తండాల అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపీపీ సుదర్శన్ తెలిపారు. జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సహకారంతో మండలంలోని మండలంలోని కాటొనిగడ్డతాండా రోడ్డు ఇటీవల కురిసిన వర్షాలకు గుంతలు ఏర్పడి బురదమయం కావడంతో రాకపోకలకు గిరిజన తండాలకు రహదారి లేక ఎంతో ఇబ్బందుల గురి అవుతున్నామని ఎమ్మెల్యే దృష్టికి సర్పంచ్ భాస్కర్ నాయక్ బీఆర్ఎస్ మండల అధ్యక్షులు నాయక్ తీసుకెళ్లడంతో వెంటనే స్పందించి ఎంపీపీ నిధుల నుంచి రెండు లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. రెండు లక్షలతో గుంతలు మాయం ఉన్నమట్టి రోడ్డుపై మొరంబోసి గుంతలు పూడ్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాబోవు రోజుల్లో తండాకు బీడీ రోడ్డు కూడా మంజూరు చేయాలని ఎమ్మెల్యే దూకి తీసుకెళ్తానని తెలిపారు.త్వరగా మొరంపు పోసి పనులు పూర్తి చేసేందుకు గిరిజన తండా వాసులు యువకులు వర్షం వ్యక్తం చేశారు. మండల కేంద్రానికి వెళ్లాలంటే వర్షం వస్తే ఎంతో ఇబ్బందులకు గురయ్యామని చెప్పిన వెంబడి పనులు చేసినందుకు గిరిజనులు అండగా ఉంటామని సర్పంచి భాస్కర్ నాయక్ తెలిపారు.

మారని జీపీ భవనం రూపురేఖలు..!

- జీపీ భవనానికి నిధులున్నా.. నిర్మాణం సున్నా.
- కులవడానికి సిద్ధంగా కేతిరెడ్డిపల్లి జీపీ భవనం
- జీపీలో ఏడుగురు సర్పంచులు విధులు నిర్వహించారు



నవతెలంగాణ - బాలానగర్

బాలానగర్ ఉమ్మడి మండలంలో మొదటి గ్రామపంచాయతీ భవనం కేతిరెడ్డిపల్లి గ్రామంలో అప్పట్లో నిర్మించారు. నాటి నుంచి ఇప్పటివరకు యథాస్థితిలో ఉన్న జీపీ భవనం ఏడుగురు సర్పంచులు మారినప్పటికీ భవన రూపురేఖలు మాత్రం మారలే. మహబూబ్నగర్ జిల్లా బాలానగర్ మండల పరిధిలోని కేతిరెడ్డిపల్లి గ్రామంలో ఉమ్మడి మండలం లోనే కేతిరెడ్డిపల్లి గ్రామపంచాయతీలో జీపీ భవనం నిర్మించారు. ఆనాటి నుండి నేటి వరకు ఏడుగురు సర్పంచులు మారారు బిల్డింగ్ రూపురేఖలు మాత్రం మారలే.

సుదర్శన్ రావు రెండుసార్లు సర్పంచ్‌గా విధులు నిర్వహించారు. ఎస్టీ రిజర్వేషన్ జరుపుల లక్ష్మణ్ నాయక్.. ఎస్సీ రిజర్వేషన్ శేఖర్ బీసీ రిజర్వేషన్ కృష్ణయ్య యాదవ్. జనరల్ సుధాకర్ రావు .రాంరెడ్డి సంవత్సరాలు ఆ గ్రామపంచాయతీ భవనంలోనే విధులు నిర్వహించారు తప్పా రూపురేఖలు మార్చలే గతంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి జీపీ భవనం నిర్మించడానికి రూ.16 లక్షల నిధులను మంజూరు చేశారు. ఒక్క సర్పంచ్ కూడా భవనం గురించి పట్టించుకోలే కేసీఆర్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కొత్త గ్రామపంచాయతీలు నిర్మించుకోవటానికి ఒక్కొక్క గ్రామపంచాయతీకి జడ్చర్ల శాసనసభ్యులు లక్ష్మారెడ్డి సహకారంతో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించాలని నిధులు మంజూరు చేసినప్పటికీ స్థలం లేక అర్ధాంతంగా ఆగిపోయిన నూతన గ్రామపంచాయతీ భవనం. నూతన జీపీ భవనం నిర్మించడానికి నిధులు వచ్చాయి కానీ నేడు ప్రభుత్వం నిర్ణయించిన ఇంజినీర్ ప్రకారం స్థలం లేకపోవడంతో నూతన పంచాయతీ భవనం నిర్మించలేకపోయామని ప్రస్తుత సర్పంచ్ రామ్ రెడ్డి తెలిపారు. త్వరలో గ్రామ పెద్దలను కలిసి నూతన భవనంఎక్కడ నిర్మించాలని తీర్మానం చేసి నిర్మిస్తామని సమాచారం ఇచ్చారు.

ఇంటి చుట్టూ ఖర్జూర చెట్లు..

నవతెలంగాణ - బాలానగర్

ప్రభుత్వం గతంలో బంజరు భూములలో.. ఇండ్ల ముందు మొక్కలు నాటాలని ఉచితంగా ఈత ముక్కలు, కొబ్బరి ముక్కలు. పలు పూల మొక్కలను ప్రభుత్వం పంపిణీ చేయడం జరిగింది. మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ మండల పరిధిలోని కేతిరెడ్డిపల్లి గ్రామంలో శంకరయ్య గౌడ్ తన ఇంటి చుట్టూ 40 ఖర్జూర ఈత ముక్కలను నాటారు. గత ఆరు సంవత్సరాల కింద ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేసిన ఈ మొక్కలను చెరువు కట్ట చుట్టూ పెంచారు. గొర్రెలు ,మేకలు, మూగజీవాలు మేసిపోవటంతో తాను తన ఇంటి చుట్టూ ముక్కలను నాటారు అవి కాపాడుకుంటూ వచ్చి నేడు ఈత కల్లు మాదిరిగానే ఖజూరా కల్లును తీస్తున్నాడు. ఇంకా రెండు సంవత్సరాలు అయితే మొత్తం 40 చెట్లు కూడా ఖజూర కల్లు తీసి అమ్మడానికి వీలు కలుగుతుందని శంకరయ్య గౌడ్ తెలిపారు. గతంలో బంజరు భూముల్లో.. చెరువుకట్ట ఇరుప్రక్కల ఈత ముక్కలను నాటినప్పటికీ కంచ ఏర్పాటు లేకపోవడంతో మూగజీవాల సైతం తినేయడంతో చనిపోవడంతో మొక్కలు ఎదగకపోవడం పలు కారణాలు ఉన్నాయని తెలిపారు. తన ఇంటి చుట్టూన్న మొలకలకు రోజు ఒక్కొక్క చెట్టుకు బిందెడు నీళ్లు పోసి కాపాడుకుంటూ వస్తున్నట్లు పేర్కొన్నారు.



మహబూబ్‌నగర్‌ను నెంబర్ వన్ చేస్తాం

- షాద్‌నగర్ నుంచి ఐటీ కారిడార్ వరకు మెట్రోను విస్తరిస్తాం
- అభివృద్ధిని చూసి ఓర్వలేక దుష్ప్రచారంతో రాక్షసానందం
- ఆర్యవైశ్యుల ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి వీ. శ్రీనివాస్ గౌడ్



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

అన్ని రంగాల్లో మహబూబ్ నగర్‌ను నెంబర్ వన్ గా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని రాష్ట్ర ఎక్సైజ్, క్రీడలు, సాంస్కృతిక, పర్యాటక, పురావస్తు శాఖ మంత్రి డాక్టర్ వీ. శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆదివారం పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పాలకొండ, వాసవీ గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా పాల్గొని ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఒకప్పుడు కనీస వైద్యం అందక అత్యవసర పరిస్థితుల్లో హైదరాబాద్ వెళ్లాల్సి వచ్చేదన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత రాష్ట్రంలోనే మొట్టమొదటి మెడికల్ కళాశాల ఏర్పాటు చేయడంతో పాటు ప్రభుత్వ వైద్యాన్ని ఎంతో బలోపేతం చేశామన్నారు. గాంధీ హాస్పిటల్ తరహాలో పాత కలెక్టరేట్ వద్ద వెయ్యి పడకల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్లో తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. భవిష్యత్‌లో షాద్ నగర్ నుంచి దివిటిపల్లి ఐటీ కారిడార్ వరకు మెట్రో రైల్ ను విస్తరిస్తామని అన్నారు. మహబూబ్‌నగర్ నుంచి మెట్రోలో గంటలో శంషాబాద్ విమానాశ్రయం చేరుకు నేలా చేస్తామన్నారు. దేశంలోని అతి పెద్దదైన కేసీఆర్ అర్బన్ ఎకో పార్కును 26 వేలకు పైగా ఎకరాలకు విస్తరించనున్నట్లు తెలిపారు. జంగిల్ సఫారీ ద్వారా పెద్ద ఎత్తున పర్యాటకులను ఆకర్షిస్తామన్నారు. ఒకప్పుడు బైపాస్ రోడ్డులో ఎకరా రూ. ఐదారు లక్షల ధర పలుకుతుంటే నేడు అది రూ. ఆరేడు కోట్లకు చేరుకుందన్నారు. భవిష్యత్‌లో హైదరాబాద్ స్థాయిలో మహబూబ్ నగర్ భూముల ధరలు పెరుగుతాయన్నారు. శిల్పారామం, ట్యాంక్ బండ్, ఐలాండ్, నెక్లెస్ రోడ్డు, లేజర్ షో, మన్యంకొండ రోప్ వే, బడ్జెట్ హోటళ్లు మహబూబ్ నగర్ కు మరింత పర్యాటక శోభను తీసుకు వస్తాయన్నారు. సమైక్య రాష్ట్రంలో ఆర్యవైశ్యులు తీవ్ర నిర్లక్ష్యానికి గురయ్యారని, గత ప్రభుత్వాలు వారి సంక్షేమం కోసం ఏమాత్రం శ్రద్ధ తీసుకోలేదని అన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత తమ ప్రభుత్వం ఆర్యవైశ్యులకు అండగా నిలిచిందన్నారు. జిల్లా కేంద్రంలో వాసవీ మహిళా కన్వెన్షన్ కోసం రూ.2 కోట్ల నిధులను విడుదల చేశామన్నారు. వైశ్య హాస్టల్ కోసం రూ.25 లక్షలు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కేసి నర్సింహులు, మార్కెట్ కమిటీ చైర్మన్ రెహమాన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు చెరుకుపల్లి రాజేశ్వర్, గుద్దేటి శివకుమార్, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గుండా వెంకటేశ్వర్లు, వాసవి విద్యార్థి వసతిగృహం అధ్యక్షులు కొండా చక్రధర్ గుప్తా, ముడా డైరెక్టర్ మిర్యాల వేణుగోపాల్, మన్యంకొండ దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు ఎదిరె ప్రమోద్ కుమార్, కౌకుంట్ల సువర్ణ, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పాలాది రామ్మోహన్, కొత్తకోట ఎంపీపీ గుంతా మౌనిక, జిల్లా ఆర్యవైశ్య మహిళా విభాగం అధ్యక్షురాలు గుద్దేటి మంజుల, సింహగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చైర్మన్ చంద్రమౌళి, వాసవి ఎడ్యుకేషన్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి కండె కుమారస్వామి, జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు చెన్నారపు కిష్టయ్య, జిల్లా మెడికల్ మరియు డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు పుల్ల శ్రీనివాస్, జిల్లా అవోపా అధ్యక్షులు మ్యాడం శారద, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సూది రాము, లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ధర్మకర్త పోల శ్రీనివాసులు, ఆర్యవైశ్య సంఘం కోశాధికారి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 3న పద్మశాలి శంఖారావం

- పోస్టర్ల ఆవిష్కరణ
- రాష్ట్ర అధ్యక్షులు మచ్చ ప్రభాకరరావు

నవ తెలంగాణ మహబూబ్ నగర్

వచ్చే నెల 3 న భారీ ఎత్తున పద్మశాలి శంఖా రావం సభను నిర్వహించనున్నట్లు తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మచ్చ ప్రభాకరరావు తెలిపారు. ఆదివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని అయ్యప్పగుట్టపై గల శ్రీ శివమార్కండేయ దేవాలయంలోని జిల్లా పద్మశాలి సంఘం కార్యాలయంలో ఆయన పద్మశాలి శంఖారావం భారీ బహిరంగ సభ పోస్టర్లను ఆవిష్కరించారు. సెప్టెంబర్ 3 న హైదరాబాద్ లోని సరూర్ నగర్ స్టేడియంలో ఉదయం 11 గంటలకు జరిగే పద్మశాలి రాజకీయ శంఖారావం భారీ బహిరంగ సభకు వేల సంఖ్యలో జిల్లాలోని 17 మండలాలు మరియు 3 మున్సిపాలిటీల నుండి పద్మశాలీలు ఇంటికొక్కరు కదిలిరావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో పద్మశాలీలు 40 లక్షల మంది దాకా ఉన్నారని, ఈరోజు అసెంబ్లీలో మన పద్మశాలీలు ఒక్కరు కూడా లేరని, ఇది పద్మశాలి జాతికే అవమానకరమని, జనాభా ప్రాతిప్రదికన,దామాషా పద్ధతిలో పద్మశాలీలకు 2 ఎంపీ సీట్లు, 24 ఎమ్మెల్యే సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ బహిరంగసభకు బస్సు సౌకర్యం కల్పిస్తున్నామని అన్ని మండలాలు, మున్సిపాలిటీల నుండి ఎక్కువ సంఖ్యలో పద్మశాలి కులసోదరులు బహిరంగసభకు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పద్మశాలి సంఘం నాయకులు అప్పం అనంతరాములు, సూర ప్రతాప్, బిజ్జ శంకర్, పల్లాటి బుచ్చన్న, డాక్టర్ బీంపల్లి శ్రీకాంత్, పల్లాటి బాలరాజు, దాసు వేంకటేశ్, బోగం నాగరాజు, కడదాసు సత్యనారాయణ, కొంగరి వేంకటేశ్, కోడి రాజశేఖర్, కోడి సుకుమార్, వింజపూరి రవి, బిజ్జ విశ్వనాథం, గద్దె జగన్, వివిధ మండలాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు. అలాగే తెలంగాణ ప్రాంత పద్మశాలి యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కొంగరి వేంకటేశ్, కార్యదర్శిగా కోడి రాజశేఖర్, జిల్లా పద్మశాలి యువజన విభాగం అధ్యక్షులుగా కడదాసు సత్యనారాయణ లను మచ్చ ప్రభాకరరావు నియామించారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్, ఎంసెట్, నీట్ లలో అత్యంత ప్రతిభ కనబరచిన పద్మశాలి విద్యార్థినీ, విద్యార్థులకు 2022 - 23 విద్యా సంవత్సరానికి ప్రతిభా పురస్కారాలను అందజేయనున్నట్లు తెలంగాణ పద్మశాలి అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (టిపోపా) జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బీంపల్లి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి బుధారపు వీరేందర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతిలో 10 జి.పి.ఎ సాధించినవారు, ఇంటర్మీడియట్ లో 900 లకు పైగా మార్కులు సాధించినవారు తమ తమ ర్యాంకుకార్డులను వాట్సప్ నంబర్ 9032844017 కు ఈ నెల 25 వ తేదీ లోపల పంపించాలని వారు కోరారు. అలాగే ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించినవారికి మచ్చ మాణిక్ రావు పురస్కారంతో పాటు 5116/- నగదు బహుమతిని ఈ నెల 31 న రాఖీపౌర్ణమి రోజున జరిగే కార్యక్రమంలో ఈ పురస్కారాలను అందజేయనున్నట్లు వారు తెలిపారు.



హామీని అమలు చేయాలి : కేవీపీఎస్



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

పట్టణంలోని పాతపాలమూరు, వీరన్నపేట , పాత తోట లోని ఇల్లులేని నిరుపేద కుటుంబాలకు 9 ఏళ్ల కింద రాష్ట్ర ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కేవీపీఎస్ పట్టణ అధ్యక్ష ,కార్యదర్శులు సత్యం ఆది విష్ణు డిమాండ్ చేశారు. ఆదివారం కేవీపీఎస్ ప్రతినిధి బృందం పాత పాలమూరులో కూలిపోయిన ఇళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2015 జనవరి 18 న పాత పాలమూరులో నిర్వహించిన బహిరంగ సభ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కాలనీలో తిరిగి పెంకుటిళ్లను పరిశీలించిన విషయాన్ని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. ఒక్కో ఇంట్లో రెండు, మూడు కాపురాలు ఉంటున్న వారి దీనస్థితిని గమనించి చలించి పోయి, అనంతరం జరిగిన బహిరంగ సభలో ప్రతి ఒక్కరికి రెండు పడకల గదులు ఇస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలకోసం రుణాలు ఇస్తామని , వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని వంటి హామీలు నేటికీ నెరవేరలేదని వారు అన్నారు. రెవెన్యూ అధికారుల సర్వేలో పాత పాలమూరు , పాత తోట , వీరన్నపేటలలో ఇల్లు లేని నిరుపేదలను 2300 మందిగా తెల్చా అని తెలిపారు. వీరిలో క్రిస్టియన్ పల్లి , వీరన్నపేటలలో నిర్మించిన రెండు పడక గదుల ఇళ్లలో కేవలం 500 మందికి మాత్రమే ఇల్లు ఇచ్చి చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. మిగతా వారికి ఇంతవరకు ఇల్లు కేటాయించ లేదని, లబ్ధిదారులు ఏళ్ల తరబడి అధికారులు , ప్రజాప్రతినిధుల చుట్టూ తిరుగుతున్న ఫలితం శూన్యం అని వారు అన్నారు. ఇదుగో అదిగో అంటూ కాలయాపన చేస్తూ పేదలను మోసం చేస్తున్నారని తెలిపారు. రెండు పడక గదుల ఇళ్లకు అర్హులైన వారి లో వందల మందికి స్వంత స్థలం లేవని, అటువంటి వారికి గృహలక్ష్మి పథకం కింద ఇల్లు మంజూరు చేస్తే ఇండ్లు నిర్మించుకోలేరని, సొంత స్థలం ఉన్న వారికే గృహ లక్ష్మి పథకం వర్తించ నున్నందున పూర్తిగా ఇల్లు లేని నిరుపేదలకు ఈ పథకం వర్తించే అవకాశం లేదని తెలిపారు. మళ్లీ ఇక్కడ కూడా వీరికి అన్యాయం జరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. 9 ఏళ్ల కింద ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నిలుపుకోవడానికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపు చేయాలని డిమాండ్ చేశారు. మురికి వాడల్లో నివశించే మిగతా 1800 మంది ఇల్లు లేని నిరుపేదలకు తక్షణమే డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం చేపట్టాలని కోరారు. క్రిస్టియన్ పల్లిలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీ సందర్భంగా మరో 710 ఇండ్ల నిర్మాణానికి రాష్ట్ర మంత్రి కేటీ రామారావు శిలాఫలకం వేసిన, నేటికీ ఆ పనులు ప్రారంభం కాలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వేణు గోపాల్ , శ్రీను , సహాయ కార్యదర్శి శేఖర్ , నాయకులు గోపాల స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం..

రాజాపూర్ : మండలంలోని రంగారెడ్డిగూడ గ్రామానికి చెందిన ఎరుకలి బాలకృష్ణమ్మ కూతురు మౌనిక వివాహానికి రూ.10,000/-లు యువసేన సభ్యుల ద్వారా బీఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి ఆర్థిక సహాయన్ని అందించారు. ఈ కార్యక్రమంలో బాబా, శ్రీను, యాదగిరి, భగవంతు, కుమ్మరి శేఖర్, నర్సింలు, బ్యాగరి రవి, బైరమణి కృష్ణయ్య, కుమార్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



అనుదినం... జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక



తొమ్మిదిన్నరేండ్లలో ఉద్యమకారులు గుర్తుకురాలేదా..?

- జిల్లా అధ్యక్షులు ఎం.ఏ.ఖాదర్ పాషా

వనపర్తి : తొమ్మిదిన్నరేండ్లలో ఉద్యమకారులు గుర్తుకురాలేదా.. అని సీఎం కేసీఆర్‌ను తెలంగాణ జన సమితి పార్టీ వనపర్తి జిల్లా అధ్యక్షులు ఎంఏ ఖాదర్ పాషా ఆదివారం ఒక ప్రకటనలో ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం సాధనలో ప్రొఫెసర్ కోదండరాం నాయకత్వంలో తెలంగాణ సంబంధ వర్గాల ప్రజలు విద్యార్థులు అన్ని వర్గాల శాఖల ఉద్యోగస్తులు, కార్మికులు, డాక్టర్లు, న్యాయవాదులు, ఇంజినీర్లు, కుల, మతాలకతీతంగా అన్ని వర్గాల ప్రజలు రోడ్లపైకి వచ్చి ఉద్యమం చేశారని తెలిపారు. వనపర్తి నియోజకవర్గంలో న్యాయవాదులు క్రియాశీలకంగా ఉద్యమాలు చేసి జేఏసీగా ఏర్పడి రాష్ట్రం వచ్చేదాకా పోరాడారని గుర్తుచేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ ప్రభుత్వంలో ఉద్యమకారులకు అన్యాయం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం ఎన్నికలు రావడంతో ఓటమికి భయపడి ఉద్యమకారులను మంచిగా చేసుకుంటుందని విమర్శించారు. తెలంగాణ ఉద్యమంలో 1200 మంది విద్యార్థులు వారి ప్రాణాల త్యాగాలు చేసి తెలంగాణ రాష్ట్రం సాధించుకుంటే గుర్తింపు ఇవ్వలేదన్నారు. ఉద్యమకారులను గుర్తించని ఈ ప్రభుత్వానికి రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర యుద్ధనౌక గద్దర్ బతికి ఉన్నప్పుడు స్పందించని ఈ ప్రభుత్వం మరణించిన తర్వాత కపట ప్రేమను తెల్పడం విచారకరమన్నారు.

నేటి కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయండి

- ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మొగిలి

కొత్తకోట : ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ హాస్టళ్లు, సంరక్షణ ప్రభుత్వ-విద్యా రంగం పరిరక్షణకు సోమవారం నిర్వహిస్తున్న చలో కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలని ఎస్ ఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మొగిలి పిలుపునిచ్చారు. 33 జిల్లాల్లో సైకిల్ యాత్రలు, పాదయాత్రలు, జీపుయాత్రలు నిర్వహించడం జరిగిందని అన్నారు. అదేవిధంగా వనపర్తి జిల్లా కేంద్రంలో ఎస్ఎఫ్ఐ సమబేరి జీపు యాత్రను అమరచింతలో ఆగస్టు 17 నుంచి 21 వరకు వనపర్తి జిల్లాలోని 14 మండ లాలు తిరుగుతూ ఎస్ఎఫ్ఐ యాత్ర బృందం సంక్షేమ హాస్టల్, ప్రభుత్వ స్కూల్లో, కేజీబీవీలు, గురుకులాలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సర్వేలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎస్ఎఫ్ఐ సమరభేరి జీపు యాత్ర బృందానికి తెలిపామన్నారు. 14 మండల కేంద్రా ల్లో విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చలో కలెక్టరేట్ ముట్టడి నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

డిమాండ్స్ ..

- కేజీ టు పీజీ ఉచిత విద్య అందించాలి. మన ఊరు - మనబడి ప్రణాళికలో భాగంగా అన్ని ప్రభుత్వ పాఠశాలను చేర్చి త్వరితగతిన అభివృద్ధి చేయాలి. సంక్షేమ హాస్టల్లో చదువుకునే విద్యార్థులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలి. విద్యార్థులకు రావాల్సిన దాదాపు రూ.5,177 కోట్ల రూపాయల స్కాలర్‌షిప్, ఫీజు రీయిం బర్స్ మెంట్‌ను తక్షణమే విడుదల చేయాలి.విద్య హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసి ఫీజుల నియంత్రణ చట్టం తేవాలి. అద్దె భవనాల్లో ఉన్న గురుకులాలు సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలి. జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలి. మదనపురం మండలంలో జూనియర్ కళాశాల. కొత్తకోట మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి. ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనానికి సరిపడా నిధులు కేటాయించాలి. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనాన్ని అమలు చేయాలని అన్నారు.

నేటి ధర్నాను జయప్రదం చేయండి

- ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి రాఘవ

ఆత్మకూరు : నేటి ధర్నాను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి రాఘవ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా సంక్షేమ హాస్టల్లో సంరక్షణ, ప్రభుత్వ విద్య పరిరక్షణకు సమరభేరి జీపు యాత్ర ఈ నెల 17న అమరచింత మండల కేంద్రంలో ప్రారంభం చేసి, జిల్లా వ్యాప్తంగా ఉన్న 14 మండలాలలో ప్రభుత్వ విద్యాలయాలు, కళాశాలలో హాస్టలను సర్వే నిర్వహించి సర్వే ద్వారా ఎస్ఎఫ్ఐ బృందానికి వచ్చిన సమస్యలపై నేడు కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని ఇట్టి ధర్నాను విజయవంతం చేయాలని కోరారు.

నియోజకవర్గ అధ్యక్షుడిగా వడ్డె కృష్ణ

మదనాపురం : దేవరకద్ర నియోజకవర్గ వడ్డెర సంఘం అధ్యక్షులుగా మదనాపురం పట్టణ కేంద్రానికి చెందిన వడ్డె కృష్ణ నియమితులయ్యారు. ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి అయిలమల్లు ఎంపిక చేసి నియామ కపత్రాన్ని అందించారని వడ్డె కృష్ణ తెలిపారు. మదనాపురం మండలంలోని కాంగ్రెస్ నాయకులతో పాటు ఆయా పార్టీల నాయకులు, వివిధ గ్రామాల ప్రజలు ఆదివారం ఆయన్ని సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అధ్యక్షుడు మాట్లాడుతూ...రాష్ట్ర కమిటీ ఎంతో నమ్మకంతో నియోజకవర్గ అధ్యక్షులుగా నియమించినందుకు ధన్యవాదాలు తెలుపుతూ వడ్డెర సంఘాల అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సత్యశీల రెడ్డి, వేమన్న, నాగన్న, విజయ్, గట్టన్న, రాములు, శ్రీనివాసులు, వడ్డెర సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నూతన జేఏసీ కమిటీ ఎన్నిక



వనపర్తి : వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎంఆర్సీలో సమగ్ర శిక్ష కాంటాక్టు ఉద్యోగుల నూతన వనపర్తి జిల్లా జేఏసీ కమిటీని తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్ష జేఏసీ గౌరవాధ్యక్షులు శ్రీధర్ రెడ్డి సమక్షంలో ఆదివారం ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో జిల్లాలో ఉన్నటువంటి 13 విభాగాల నుంచి నాయకులు పాల్గొన్నారు. డీపీవో, సీఆర్పీలు, ఎంఐఎస్, సీసీఓలు, పీటీఐలు, ఐఈఆర్పీలు, కేజీబీవీల్లోని టెక్నికల్ అండ్ నాన్‌టెక్నికల్ వారు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఉద్యోగ భద్రత, మినిమం టైం స్కేల్ పై చర్చించినట్లు పేర్కొన్నారు. కమిటీ అనంతరం దశలవారీగా భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. నూతన సమగ్ర శిక్ష వనపర్తి జిల్లా కాంటాక్ట్ ఉద్యోగుల సంఘం, గౌరవ అధ్యక్షులుగా శ్రీధర్, జిల్లా అధ్యక్షులుగా ఎండీ ఖదీర్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా చంద్రశేఖర్, ఉపాధ్యక్షులుగా వెంకటేష్, సహాయ కార్యదర్శిగా బీ. సరిత, సంతోష్, మహిళల అధ్యక్షురాలిగా అరుణమ్మ, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా సౌమ్య రాణి, అశోక్, వెంకటేష్, శేఖర్ అయ్య ఉమామహేశ్వర్ రెడ్డి, కోశాధికారిగా బాలవర్ధన్, మీడియా ఇన్చార్జిగా ఎండీ వహీద్‌లను ఎన్నుకున్నారు.

బీఆర్ఎస్, బీజేపీ తోడుదొంగ పార్టీలు

- జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్

వనపర్తి : బీఆర్ఎస్, బీజేపీ తోడుదొంగ పార్టీలు అని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్ అన్నారు. ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలో జిల్లా, పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. బీఆర్ఎస్, బీజేపీ పార్టీలపై ప్రజా చార్జిషీట్ 'తిరగబడతాం.. తరిమి కొడదాం' నినాదంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా రాజేంద్ర ప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ కల్వకుంట్ల కుటుంబం అధికారం అడ్డం పెట్టుకొని కేసీఆర్ ల్యాండ్, సాండ్, మైన్స్, వైన్స్ మాఫియాను నడిపిస్తున్నాడన్నారు. సీఎం కేసీఆర్ పాలనలో మహిళలపై జరిగిన నేరాలలో 2021 వరకే 1.35.562 కేసులు నమోదయ్యాయన్నారు. మహిళలు మైనర్ బాలికలపై దాడులు ఆగట్లేదని, ప్రగతి భవన్‌కు తప్ప ఆడబిడ్డలకు భద్రత లేదని ఘాటుగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు, మైనార్టీ జిల్లా అధ్యక్షులు సమ్మద్ మియా, యాపర్ల రామ్ రెడ్డి, వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ డీ వెంకటేష్, ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ, పెద్దమందడి మండల అధ్యక్షులు పెంటన్న యాదవ్, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు జానకి రాముడు, గోపాల్పేట్ మండలం ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్ రెడ్డి, రామేశ్వర్ రెడ్డి, లీలావతి భాష తదితరులు పాల్గొన్నారు.



మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక

నవ తెలంగాణ - వనపర్తి

వైఎస్సార్ టీపీ యువత అధ్యక్షుడు బొడ్డుపల్లి సతీష్ కుమార్ తన అనుచరులతో వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి సమక్షంలో ఆదివారం బీఆర్ఎస్‌లో చేరారు. వనపర్తి పట్టణం గాంధీనగర్ 20వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా నిలబడి ఓడిపోయినా, గత కొన్ని సంవత్సరాలుగా ప్రజల్లో ఉంటూ వైఎస్సార్ తెలంగాణ పార్టీలో యాక్టివ్‌గా పనిచేసినట్లు తెలిపారు. అధిష్టానం తప్పుడు నిర్ణయంతో కాంగ్రెస్లో విలీనం చేయడానికి భరించలేక, అభివృద్ధి పనులు వైపు నడవాలని మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు పేర్కొన్నారు.



కాంగ్రెస్‌లో 'మూడు ముక్కలాట'

- నాయకుల మధ్య కుదరని సయోధ్య
- కార్యకర్తల్లో నెలకొన్న అయోమయం
- 'టికెట్టు' చుట్టూనే తిరుగుతున్న రాజకీయం



వనపర్తి నియోజకవర్గంలో పదేళ్లక్రితం కాంగ్రెస్‌కు మంచి పట్టు ఉండేది. ప్రతి గ్రామంలో కాంగ్రెస్, టీడీపీలు పోటాపోటాగా వార్డు, గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయి వరకు ఒకే రకమైన క్యాడర్‌ను మెయింటేన్ చేశాయి. కానీ తెలంగాణ వచ్చాక పరిస్థితి అందుకు భిన్నంగా మారింది. రాజకీయ సమీకరణలు మారాయి. నాయకులంతా నేడు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ వైపు అడుగులు వేసినా, అక్కడక్కడ కాంగ్రెస్ అభిమానులు పార్టీని వీడలేదు. కానీ ఆ క్యాడర్‌కు అండదండగా ఉండాల్సిన నాయకులు ప్రజల 'చేతులు' వదిలేశారు. అభిమా నులకు నేనున్నానంటూ భరోసా ఇవ్వక నాయకులు సైతం, ఎన్నికలు దగ్గర పడుతుండటంతో నేడు తమ హవా ప్రదర్శించేందుకు ఆర్థిక, అంగబ లాలను చూపడానికి ఆసక్తి చూయిస్తున్నారు. త్వరలో జరగనున్న ఎన్నికల నేపథ్యంలో మాజీ మంత్రి, ఏఐసీసీ కార్యదర్శి, కాంగ్రెస్ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి, ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన పెద్దమందడి ఎంపీపీ మేఘారెడ్డి, నియోజక వర్గానికి చెందిన రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనారెడ్డిలు తలోదారిన ప్రజల చెంతకు వెళ్తున్నారు. దీంతో నియోజక వర్గంలో కాంగ్రెస్ పరిస్థితి 'మూడుముక్కలాట'లా తయారైందని జిల్లా ప్రజలు చర్చించు కుంటుండటం గమనార్హం.

నవ తెలంగాణ - వనపర్తి

ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు అనంతరం వనపర్తి నియోజక వర్గంలో రాజకీయ పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో పని చేసిన స్థానిక బీఆర్ఎస్ నేత, రాష్ట్ర ప్రణాళికా సంఘం మాజీ ఉపాధ్యక్షుడిగా పనిచేసిన నేటి మంత్రి నిరంజన్‌రెడ్డి, అప్పటి ఎమ్మెల్యే డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డిలు వనపర్తి జిల్లా ఏర్పాటుకు తీవ్రంగా కృషి చేసి, నాలుగు నియోజకవర్గాల మండలాలను కలుపుతూ వనపర్తి జిల్లా ఏర్పాటులో విజయం సాధించారు. తదనంతరం జిల్లాలో మూకుమ్మడిగా కాంగ్రెస్, టీడీపీ నాయకులంతా క్రమంగా బీఆర్ఎస్‌లో చేరారు. దీంతో కాంగ్రెస్, టీడీపీలు ఖాళీ అయ్యాయి. కాంగ్రెస్‌లో ఉన్న క్యాడర్‌ను కూడా పలుకరించే స్థితిలో నాయకత్వం లేకపోవడంతో ప్రజలు 2019లో బీఆర్ఎస్‌కు జై కొట్టారు.

క్యాడర్‌కు ప్రియారిటీ ఇస్తున్న మాజీ మంత్రి ..

ఉమ్మడి రాష్ట్రంలో పలువురు ముఖ్యమంత్రుల మంత్రి వర్గాల్లో పనిచేసిన మాజీ మంత్రి డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి నియో జకవర్గంలో ఒంటరిగానే తిరుగుతూ గ్రామ, మండల, యువత, మహిళా కమిటీలను వేస్తూ పార్టీ క్యాడర్‌ను కాపాడుకునే ప్రయత్నం ముమ్మరం చేశారు. కాంగ్రెస్ పార్టీలో ఏఐసీసీ నుంచి పూర్తి అండదండలున్న డాక్టర్ జి.చిన్నారెడ్డి పూర్తి విశ్వాసంతో పార్టీని బలోపేతం చేసేందుకు విశ్వప్రయత్నం చేస్తున్నారు. గతంలో నాలుగుమార్లు ఎమ్మెల్యేగా గెలుపొందడమే కాకుండా మంత్రిగా నియోజకవర్గంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులపై స్థానిక నాయకులను కలుపుకుంటూ ప్రజల్లో చర్చ పెడుతూ ముందుకు సాగుతున్నారు. కమిటీల నియామకంతో పార్టీని బలోపేతం చేస్తున్నారు. మాజీమంత్రి చిన్నారెడ్డిని నమ్మిన ప్రజలు రాజకీయంగా నేడున్న పరిస్థితులను తట్టుకొని పార్టీ బయటపడుతుందా లేదా అన్న మీమాంసతో పూర్తిస్థాయిలో కాంగ్రెస్‌ను నమ్మేస్థితి కనిపించడం లేదు. పీసీసీ ఆదేశాల మేరకు కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రభుత్వం చేపట్టబోయే పథకాలు, సంక్షేమ కార్యక్రమాలను చిన్నారెడ్డి వివరిస్తూ ప్రజలను కలుస్తున్నారు. దీంతో చిన్నారెడ్డిపట్ల అభిమానం, సానుభూతితో గెలుపే లక్ష్యంగా క్యాడర్ పనిచేయనుందని చర్చ జరుగుతోంది.

బీఆర్ఎస్ ఓటమే లక్ష్యంగా.. మేఘారెడ్డి

దాదాపు 15 యేళ్లుగా రాజకీయాల్లో పని చేస్తున్న నేటి పెద్దమందడి ఎంపీపీ మేఘారెడ్డి మొదట్లో టీడీపీలో పని చేశారు. 2019 ఎన్నికల్లో బీఆర్ఎస్ అధికారం చేపట్టడమే లక్ష్యంగా పనిచేసి బీఆర్ఎస్ విజయభావుటాలో కీలకంగా వ్యవహరించారు. వెంకటసాయి ఇన్ ఫ్రా కన్‌స్ట్రక్షన్స్ (విఎస్‌టి) కంపెనీని స్థాపించి నేడు 1000 మందికి పైగా ఉపాధి కల్పిస్తున్నారు. కాంట్రాక్టు వర్కులు చేపడుతూ ప్రజా సేవలో ముందుకు వెళ్తున్న మేఘారెడ్డి స్థానిక మంత్రి, జిల్లా నాయకుల వ్యవహారాలు నచ్చక బీఆర్ఎస్‌ను వ్యతిరేకించి బయటికొచ్చారు. కాంగ్రెస్‌లో చేరి ఎమ్మెల్యే కావడమే లక్ష్యంగా ముందడుగేస్తున్నారు. జిల్లాలో కాంగ్రెస్ యువ నాయకత్వంతో పాటు పార్టీలో పెద్దలను కలుపుకుపోయే ప్రయత్నం చేస్తున్నారు. మాజీ మంత్రి చిన్నారెడ్డి వయస్సు రీత్యా జిల్లా రాజకీయాలను వదిలి రాష్ట్ర, కేంద్ర నాయకత్వంతో కలిసి పనిచేయాలని, బదులుగా తనకు ఎమ్మెల్యే టికెట్టు ఇవ్వాలని కోరుతూ ముందుకుసాగుతున్నారు. మన ప్రాంతం - మన పాలన పేరుతో 'సేవ్ వనపర్తి' నినాదాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు. దీంతో బీఆర్ఎస్ వ్యతిరేక వర్గమంతా మేఘారెడ్డివైపు మళ్లింది.ఏదేమైనా కాంగ్రెస్ అధినాయకులు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేల అండదండలతో ఎమ్మెల్యే టికెట్టు తెచ్చుకొని, బీఆర్ఎస్ ఓటమే లక్ష్యంగా.. స్థానికుడే ఎమ్మెల్యే కావాలన్న సంకల్పంతో ముందుకుసాగుతున్నారు.



యూత్ కాంగ్రెస్ కోటాతో శివసేనారెడ్డి ముందడుగు..

నియోజక వర్గానికి చెందిన రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనారెడ్డి కూడా వనపర్తి నుంచి బరిలో నిలిచేందుకు పావులు కదుపుతున్నాడు. వనపర్తి మండలం పెద్దగూడెం గ్రామానికి చెందిన శివసేనారెడ్డి గతంలో వనపర్తిలోనే విద్యార్థి దశ నుంచి రాజకీయాల్లో చురుకుగా పాల్గొన్నారు. 10 యేళ్లకు పైగా యువజన కాంగ్రెస్‌లో పనిచేస్తున్నారు. ప్రస్తుతం యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. పీసీసీ ఆదేశాల మేరకు యూత్ కాంగ్రెస్‌కు ఈ ఏడాది జరగబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో ఎక్కడో ఒకచోట ఎమ్మెల్యే టిక్కెట్ ఇచ్చి నిలబెట్టనున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో శివసేనారెడ్డి స్థానికుడు కావడంతో వనపర్తి టికెట్టును ఆశిస్తున్నట్లు తెలుస్తోంది.

గ్రూపు రాజకీయాలతో తలోదారి..

రాష్ట్రంలో గ్రూపు రాజకీయాలకు కాంగ్రెస్ నెలవైందని ప్రజలు చర్చించుకుంటున్నారు. అయినా వనపర్తికి మంచి పేరు ప్రఖ్యాతలున్నాయి. కానీ త్వరలో జరగబోయే ఎన్నికల్లో మాజీ మంత్రిని ఢీకొట్టేందుకు సిద్ధమన్నట్లుగా కాంగ్రెస్ మూడు వర్గాలుగా చీలిపోయింది. పీసీసీ నాయకత్వానికి లోబడే పనిచేస్తామని పైకి చెబుతున్నా అందుకు భిన్నంగా నాయకుల వ్యవహార శైలీ ఉంటోంది. అందుకు నిదర్శనమే రాష్ట్ర పరిశీలకుల ముందే ఈ మధ్య జరిగిన ఆత్మీయ సమ్మేళనం సంఘటన. ఇదంతా గమనించిన రాష్ట్ర పరిశీలకులు ఏ వర్గాన్నీ ఇబ్బంది పెట్టకుండా పార్టీతో పాటే ముందుకు సాగాలన్న సంకేతాలిచ్చినట్టైంది. కానీ ఎమ్మెల్యే టికెట్టు నాకే వస్తుందంటూ ఒకరు ప్రచారం చేస్తుంటే .. కాదు కాదు నాకే వస్తుందంటూ మరో నాయకుడు ప్రెస్‌మీట్ పెడుతున్న పరిస్థితి. ఇలా ఎవరి దారిన వారు పోటీపడుతూ ముందుకు సాగుతుండటంతో నియోజకవర్గంలో ఎన్నికల నగారా మోగే నాటికి కాంగ్రెస్ ఎవరివైపు మొగ్గుచూయిస్తుందో వేచి చూడాల్సిందే.

హిందూ,ముస్లిం విభేదాలు విస్మరించాలి

- రిటైర్డ్ హైకోర్టు న్యాయమూర్తి బీ.చంద్రకుమార్

ఆత్మకూర్ : హిందూ.. ముస్లిం విభేదాలు విస్మరించాలి రిటైర్డ్ హైకోర్టు న్యాయమూర్తి బీ.చంద్రకుమార్ అన్నారు. ఆదివారం ఆత్మకూరు పట్టణంలో ఎంజీ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో జరిగిన ముస్లిం డిక్లరేషన్ ఆవిష్కరణ, సంకల్ప సభకు ముఖ్య అతిథులుగా రిటైర్డ్ హైకోర్టు న్యాయమూర్తి హాజరై ఆయన మాట్లాడుతూ.. మన దేశం భారతదేశం అని హిందూ ముస్లింలు అంతా ఒకటేనని ఎవరిని కోసిన ఒకే రక్తం వస్తుందని అలాగే ఎవరి కుటుంబాలలో సంతోష వేడుకలు ,విషాదాల్లో సంతోషం ,బాధలు మనిషికి ఒకటేనని, హిందూ ,ముస్లిం ఎవరికైనా గుండె 72 సార్లే కొట్టుకుంటుందని,హిందూ,ముస్లింలు ఐక్యతతో జీవించాలని అన్నారు .ప్రస్తుతం సమాజంలో హిందూ ,ముస్లింల మధ్య విభే దాలను సృష్టిస్తున్నారని అలా అయితే సమాజంలో ప్రజలు ప్రశాంతంగా జీవించలేరని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉంటాయని పేర్కొన్నారు. విభేదాల వలన ఇరువురికి నష్టం కలిగే ప్రమాదం ఉందని పేర్కొన్నారు.మనుషుల మధ్య విభేదాలు సృష్టించేవారు దేశద్రోహులుగా అభివర్ణించారు. శాంతియుత సమాజం కోసం కృషి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అంతకుముందు సభకు హాజరైన ముఖ్య వక్తలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముస్లిం ఆర్గనైజేషన్ జయంతి యాక్షన్ కమిటీ నాయకులు మహమ్మద్ గయుసుద్దీన్, ఆత్మకూర్, షేక్ యూసుఫ్ బాబా, కవి, రచయిత, తెలంగాణ ముస్లిం ఆర్గనైజేషన్ రాష్ట్ర కో కన్వీనర్, సలీం పాషా తెలంగాణ విద్యార్థి ఉద్యమకారుడు, తెలంగాణ ముస్లిం ఆర్గనైజేషన్ రాష్ట్ర కన్వీనర్, ప్రొఫెసర్ అన్సారి ఓయూ రిటైర్డ్ ప్రొఫెసర్, శ్రీమతి ఖలీదా పర్వీన్ ముస్లిం సామాజిక ఉద్యమకారిణి,యూసుఫ్ ఫర్వెజ్ ,తెలంగాణ ముస్లిం సంఘాల రాష్ట్ర కోఆర్డినేటర్ ప్రొఫెసర్ అన్వర్ ఖాన్ ,ఎస్సీ ఎస్టీ బీసీ ఫ్రంట్ రాష్ట్ర కన్వీనర్, ప్రజాసంఘాల నాయకులు ఎం.డీ. జబ్బార్ వనపర్తి, మైనార్టీ నాయకులు, సామాజిక ఉద్యమ నాయకులు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.





అవార్డు గ్రహీతకు ఘన సన్మానం

కొత్తకోట : కొత్తకోట పట్టణానికి చెందిన నమస్తే తెలంగాణ వనపర్తి జిల్లా ఫోటో జర్నలిస్టు యాదిరెడ్డిని కొత్తకోట యోగా టీం సభ్యులు, జెడ్పీ వైస్ చైర్మన్ కలిసి శాలువాతో సన్మానించి అభినందించారు. జెడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్, ప్రధానోపాధ్యాయుడు దేవన్న మాట్లాడుతూ ఫొటోగ్రఫీలో మరింత ఉన్నత శిఖరాలకు వెళ్లాలని, అలాగే జిల్లా, కొత్తకోట పట్టణానికి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు లింగేశ్వర్, కోట్టం అమృత రెడ్డి, కోట్ల చంద్రశేఖర్ రెడ్డి, గంగు మాధవరెడ్డి,కృష్ణయ్య సాగర్, కాఫువన్, నరసయ్య, వెంకటేష్ చారి, బ్రహ్మయ్య చారి, సత్యం, భాస్కర్, సంతోష్, యోగ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్ఫార్మర్స్‌కు కంచె ఏర్పాటు



కొత్తకోట : కొత్తకోట మున్సిపాలిటీ పరిధిలోని 10 వార్డ్ కొత్తూరు బాటలో ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా ఉండడంతో మూగజీవాలు చనిపోవడం జరుగుతుంది. ఈ విషయాన్ని కాలనీ వాసులు వెంటనే మున్సిపల్ చైర్ పర్సన్ సుకేశ్విని విశ్వేశ్వర్ దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే చైర్ పర్సన్ స్పందించి ట్రాన్స్‌ఫార్మర్‌కు సంబంధించిన 8 పోల్స్, తీగ కంచె ఇప్పించి అక్కడ కంచె ఏర్పాటు చేయాలని 10 వార్డ్ కౌన్సిలర్ ఎరుకలి తిరుపతయ్యను ఆదేశించారు. దీంతో ట్రాన్స్ఫార్మర్స్‌కు చుట్టూ ఇనుప కంచెను దగ్గరుండి ఏర్పాటు చేయించారు. అడిగిన వెంటనే సాయం చేసిన చైర్ పర్సన్ కు, కౌన్సిలర్ తిరుపతయ్యకు కాలనీ వాసులు బుడగ జంగల సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్మెన్ యాదగిరి, బుడగ జంగాల ఉపాధ్యక్షుడుడీ.గణేష్, కే బీచ్ పల్లి, డీ. సాయి కుమార్ పాల్గొన్నారు.

నిరుపేదలకు వరం 'డబుల్ బెడ్రూం ఇండ్లు'

- గృహప్రవేశ వేడుకల్లో ప్రజాప్రతినిధులు

మదనాపురం : నిరుపేదలకు డబుల్ బెడ్రూం ఇండ్లు గొప్ప వరమని మదనాపురం పట్టణ సర్పంచ్ రామ్ నారాయణ, మార్కెట్ చైర్మన్ శ్రావణ్ రెడ్డి అన్నారు. మదనాపురం మండలంలోని నెల్విడి గ్రామానికి చెందిన కోట్ల అరుణా శ్రీనివాస్ యాదవ్ డబుల్ బెడ్ రూమ్ గృహప్రవేశానికి ఆదివారం ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పేద ప్రజల కోసం సంక్షేమ పథకాలను అమలు చేస్తూ అండగా నిలుస్తున్నారని వెల్లడించారు.దేవరకద్ర శాసనసభ్యులు ఆల వెంకటేశ్వర్ రెడ్డి పథకాలను ప్రజలకు చేరవేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు కోట్ల రాములమ్మ తిరుపతయ్య, ఆంజనేయులు,శివశంకర్, నాయకులు ప్రవీణ్ రెడ్డి,రాజ్ కుమార్,ఆవుల బాలకృష్ణ, సత్యం యాదవ్, శ్రీనివాసులు,మనోజ్ కుమార్, వెంకటేష్, బాల్ రామ్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.





రాహుల్‌గాంధీకి ఘన నివాళి

కొత్తకోట : భారతదేశ మాజీ ప్రధానమంత్రి, భారతరత్న, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సృష్టికర్త, నవభారత నిర్మాత ,దేశ యువతకి ఆదర్శప్రాయుడు ,సరికొత్త భవిష్యత్‌కు నాంది పలికిన దివంగత రాజీవ్ గాంధీ 79 వ జయంతిని ఆదివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కొత్తకోట పట్టణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట మాజీ సర్పంచ్ దన్నాడ బాలస్వామి, పార్టీ సీనియర్ నాయకులు మాందాపురం లక్ష్మన్న, మాజీ సర్పంచ్ అరుణ శ్రీనివాస్, కొత్తకోట పట్టణ యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్, రామ్ రెడ్డి, మాజీ వార్డ్ సభ్యుడు రవీందర్ రెడ్డి ,నవీన్ కుమార్ రెడ్డి, దిలీప్ కుమార్ రెడ్డి, పవన్, కార్తీక్ ,శ్రవణ్ ,మహారాజ్ ,బాలకృష్ణ ,ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

రేవల్లి : గోపాల్ పేట్ మండల కేంద్రంలోని బస్టాండ్ దగ్గర రాజీవ్ గాంధీ 79వ జయంతిని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు శివన్న ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ వనపర్తి జిల్లా అధ్యక్షులు కొంకి వెంకటేష్, సుధాకర్ రావు, కేతేపల్లి, టౌన్ యూత్ అధ్యక్షులు ఎం.డీ బాలపీరు, బాలకృష్ణ, యాదగిరి, మేస్త్రి శివ, కార్యకర్తలు కర్రోళ్ళ కుర్మయ్య, వెంకటయ్య,నాగశేషి శ్రీను, బీ.శాంతయ్య, దేవరాజ్ యాదవ్, లక్ష్మణ్ , కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.





ఆత్మకూరు : ఆత్మకూర్ ,అమరచింత పట్టణాలలో ఆదివారం మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 78 వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అమర చింత పట్టణంలో రాజీవ్ గాంధీవిగ్రహానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పూల మాలవేసి మిఠాయి పంచుకుని జన్మదిన శుభాకాంక్షలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మహేందర్రెడ్డి ,పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్, నాయకులు తౌఫిక్, విష్ణు, హనుమంత నాయక్, లక్ష్మణ్, జావిద్, తదితరులు పాల్గొన్నారు. ఆత్మకూరు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి మిఠాయిలు పంచుకుని జన్మదిన శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువజన సంఘ నాయకులు తులసి రాజు, మండల అధ్యక్షుడు పరమేష్, యువజన మండలాధ్యక్షుడు కుమ్మరి రాజు, మాజీ మండలాధ్యక్షుడు రహమతుల్లా, నాయకులు గడ్డం శీను, గంగాధర్, రవీందర్, మధు ,షబ్బీర్, సతీష్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

మదనాపురం : రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా మదనాపురం మండల కేంద్రంలోని రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు కాటం ప్రదీప్ కుమార్ గౌడ్, పీసీసీ మైనారిటీ, ఫిశర్మన్ కార్యదర్శులు అంజద్, మహేష్, నాయకులు వడ్డే కృష్ణ, వెంకటేష్, ఆవుల రాఘవేంద్ర, శేషన్న, గట్టన్న, కావలి అశోక్, రాజేందర్, హర్షద్, నాయిని రాము తదితరులు పాల్గొన్నారు.



పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి


- మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయి



పెబ్బేరు : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయి అన్నారు. రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ఆదేశాల మేరకు.. పెబ్బేరు పట్టణ పరిధిలోని 1 వ వార్డ్(అంబేద్కర్ నగర్) లో ప్రతి ఆదివారం 10:10 గంటలకు పరిసరాల పరిశుభ్రత కార్యక్రమం మున్సిపల్ చైర్‌పర్సన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ వార్డులో తిరుగుతూ మురికికాల్వలను శుభ్రం చేయించడం, రహదారులను శుభ్రం చేయడం, యాంటీ లార్వా స్ప్రే , బ్లీచింగ్ పౌడర్ మురికి కాల్వలో చల్లడం వంటి పలు పారిశుధ్య పనులు చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ ఇంటి పరిసరాలలో నీరు నిల్వకుండా చూసు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ గణేష్ బాబు, ఆర్పీ శివ , కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

నాగం సునీతరాణికి పరామర్శ

రేవల్లి : మండలంలోని నాగపూర్ గ్రామానికి చెందిన నాగం సునీత రాణి అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లో ఓ ప్రైవేట్ హాస్పిటల్ చికిత్స పొందుతుంది. ఆదివారం వైఎస్ఆర్టీపీ అధ్యక్షురాలు షర్మిల హాస్పిటల్ సందర్శించిన క్రమంలో ఈ విషయం తెలుసుకొని గతంలో పాదయాత్ర సమయంలో కొల్లాపూర్ ప్రాంతంలో తన వెంట పాదయాత్ర పాల్గొన్న సునీత రాణిని గుర్తించి దగ్గరికి వచ్చి పరామర్శించారు. అలాగే త్వరగా కోలుకోవాలని కోరారు, ఆమె అనారోగ్య సమస్యల గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు, మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.



విద్యతో పాటు పౌష్టిక ఆహారం అందించడమే లక్ష్యం

నవ తెలంగాణ-అచ్చంపేట రూరల్



అచ్చంపేట పట్టణంలో గల శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాలకు అనుబంధంగా నడుస్తున్న వనవాసి సేవా ప్రకల్ప బాలుర హస్టల్ ఆవరణలో కూరగాయల మొక్కలు నాటామని పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ మంతటి క్రాంతి కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కోశాధికారి కోట భాస్కర్ మాట్లాడు తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికమైన ఆహారాన్ని ఇవ్వాలనే లక్ష్యంతో హాస్టల్ ఆవరణలో వివిధ రకాల కూరగాయల మొక్కలతో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేశామని తెలిపారు. కార్యక్రమంలో భాగ్యలక్ష్మి, ఇందిరమ్మ, ఉదయకుమారి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఈనెల 28 నుండి అడ్మిషన్లు ప్రారంభం

నవతెలంగాణ-బిజినేపల్లి

మండలం పాలెం శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ప్రవేశాల కోసం ప్రత్యేక డ్రైవ్ ఏర్పాటు చేసినట్లు ప్రిన్సిపాల్ ఎస్.విద్యారాణి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటి వరకు డిగ్రీలో సీటు పొందని అభ్యర్థులు ఈనెల 28 నుండి సెప్టెంబర్ 4 వరకు అడ్మిషన్ల ప్రక్రియ ఆన్‌లైన్ ద్వారా కొనసాగుతుందని తెలిపారు. కళాశాలలో బీఎస్సీ, బీజెడ్సీ/సీఎస్, బీఎస్సీ ఎంపీసీ, బీజెడ్సీ, బీఏ హెచ్ఈపీ, ఈపీపీ, హెచ్‌పీ, బీఏ-ఎల్(తెలుగు) కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు కళాశాలలో సంప్రదించాలని తెలిపారు. ఈ చివరి అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.

రోడ్డుపై మురుగునీరు పారుతున్న పట్టించుకోరా..?

నవతెలంగాణ-తాడూరు



రోడ్డుపై మురుగునీరు పారుతున్న పట్టించుకోరా..? అని బీఎంపీ పార్లమెంట్ ఇన్చార్జి గడ్డం విజయ్ అన్నారు. తాడూరు మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో డ్రైనేజీ నుంచి రోడ్డుపై పారుతున్న అధికారులు గానినీ, గ్రామ పంచాయతీ గాని పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీ వాసు లు పంచాయతీ కార్యదర్శి, అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోలేదని ఆవేద న వ్యక్తం చేశారు. రోడ్డుపై 15రోజుల నుంచి మురుగునీరు రోడ్డుపై పారుతుం డడంతో చుట్టుపక్కల నివసిస్తున్న ప్రజలు దోమలు కొట్టి అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత కాలనీ లో అంటేనే అధికారులు కానీ, ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీలో సమస్యలు పరిష్కరించాలని లేనియెడల కాలనీ వాసులతో కలిసి ఉధృత కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బాలేశ్వర్, మల్లయ్య, రామదాసు, కాలనీవాసులు ఉన్నారు.

ముదిరాజుల ప్లీనరీని విజయవంతం చేయండి

మహబూబ్‌నగర్ డెస్క్



ఈనెల 25న హైదరాబాదులోని బేగంపేట 'పైగా' ప్యాలెస్‌లో నిర్వహి స్తున్న ముదిరాజుల ప్లీనరీ సమావేశాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ ముదిరాజ్ మహా సభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ గుండ్లపల్లి శ్రీను ముదిరాజ్ కోరారు. ఆదివారం నాగర్‌కర్నూల్ పట్టణంలోని జడ్పీ మైదానంలో ఆయన కందనూలు ముదిరాజ్ బంధువుల సమక్షంలో హైదరాబాదులో నిర్వహిస్తున్న ముదిరాజ్ ప్లీనర్ పోస్టర్లను, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హైదరాబాదులో మొదటిసారిగా ముదిరాజుల ప్లీనరీని నిర్వహిస్తున్నామని విజయవంతం చేసేందుకు ముదిరాజ్ బంధువులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ప్లీనరీలో మండల, జిల్లా, మున్సిపల్, కార్పొరేషన్, రాష్ట్ర స్థాయి కమిటీలు ఏకమై సమిష్టి నిర్ణయంతో ముదిరాజ్ జాతి భవిష్యత్తు కార్యాచరణ గురించి చర్చిస్తారన్నారు. ప్లీనరీకి రాష్ట్ర ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు డాక్టర్ బండ ప్రకాష్ ముదిరాజ్ ప్లీనరీకి అధ్యక్షత వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ జిల్లా ముదిరాజ్ మహాసభ, మత్స్య సహకార సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఢీ-26 కాల్వను మరమత్తు చేసి నీరందిచాలి

నవతెలంగాణ-తాడూరు



మండలంలోని తుమ్మల సుగూర్ నుండి వెళ్తున్న ప్రధాన కాల్వ నుండి ఢీ-26 కెనాల్ కాల్వకు నీరు రావడం లేదనని రైతుల ఆవేదన మేరకు బీఎంపీ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా రైతుల సమస్యల గూర్చి బీఎంపీ పార్లమెంట్ ఇంఛార్జ్ గడ్డం విజయ్ స్పందిస్తూ మండలంలోని వివిధ గ్రామాలకు రావల్సిన సాగునీటి కాల్వలో పేరుకు పోయిన పూడికను తీసివేయాలని డిమాండ్ చేశారు. ఇట్టి కాల్వ ద్వారా నీరు అందక మండలంలోని గల తుమ్మల సుగూర్, చర్ల ఇటిక్యాల, తాడూరు, ఇంద్రకల్ గుంతకోడూర్, మేడ్‌పూర్ గ్రామాల రైతుల పంట పోలాలు, వరినార్లు ఎండిపోయి ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీనికి కారణం మెయిన్ కాల్వ ద్వారా నుండి నీళ్ల వస్తున్నప్పటికీ తుమ్మల సుగూర్ దగ్గర నుండి ఈ గ్రామాలకు రావాల్సిన కాల్వలో మట్టి, గడ్డి లాంటి పూడిక ఏర్పడి పెద్దకాల్వ నుండి నీరు రావడం లేదన్నారు. ఇట్టి విషయం గురించి సైట్ ఇంచార్జ్‌కు చెప్పితే గుడిపల్లి దగ్గర నీరు సరిగ్గా రావడం లేదని దాటవేస్తున్నాడు. కానీ వాస్తవం ఏమిటంటే గత సంవత్సరం ఇంతకంటే తక్కువ నీరు ప్రవహిస్తున్నప్పుడు కూడా ఈ కాల్వ ద్వారా ఎక్కువ మొత్తం నీరు వచ్చేదని పూడిక ఉండడం వల్లనే నీరు రావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చెందుతుందన్నారు. దాదాపు కాల్వ ప్రవేశం పోడవునా 300 మీటర్ల మేర పూడిక తీయిస్తే కాల్వ ద్వారా క్రింది గ్రామాలకు నీరు వస్తుందన్నారు. వెంటనే ఇట్టి కాల్వను మరమ్మతు చేయాలని ఇరిగేషన్ అధికారులను డిమాండ్ చేశారు. అదే విధంగా గుడిపల్లి రిజర్వాయర్ దగ్గర గల 5 మోటర్లకు గాను రెండు మోటర్లు మాత్రమే పని చేస్తున్నయన్న అధికారుల మాటలకు స్పందిస్తూ కేసీఆర్ పాలనలో ప్రతి ఎకరానికి నీరందిస్తానని చెప్పి ఇప్పుడు ఉన్న మోట్లను కూడా మరమత్తు చేసుకోలేని దుస్థితి బీఆర్ఎస్ పాలనలో ఏర్పడిందని విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యేకు గాని ఆయన అనుచరులకు గాని రైతుల సమస్యలు బాదలు అర్థ కావడం లేదని ఇలాంటి ప్రభుత్వాన్ని రైతులు గద్దె దింపడం ఖాయమన్నారు. కార్యక్రమంలో బహుజన్ ముక్తి పార్టీ మండల నాయకులు ఎర్రోళ్ళ రాందాస్ రైతులు ఉప్పరి కృష్ణయ్య, కందాల బద్రీనాథ్, ఇంజమూరి శంకర్, చంద్రయ్య నిరంజన్, తిరుపతయ్య, వెంకటస్వామి, కావలి రాములు, లక్ష్మయ్య, గణేష్ పాల్గొన్నారు.

'మత్స్యకారుల ఆదాయం రెట్టింపు చేస్తాం'

నవతెలంగాణ-కొల్లాపూర్



మండల పరిధిలోని అమరగిరి గ్రామంలో గడప గడపకు కాంగ్రెస్ కార్య క్రమంలో భాగంగా కొల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు టీపీసీసీ సభ్యులు చింతలపల్లి జగదీశ్వర్ రావు పాల్గొని గ్రామంలోని మత్స్యకారుల జీవన విధానం గురించి అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే మత్స్యకారుల ఆదాయం రెట్టింపు చేస్తామని హామీ ఇచ్చారు. సీజేఆర్ సొంతింటి కళ నెరవేర్చందుకు రూ.5లక్షలు ఆర్థిక సహాయం అందిస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానమన్నారు. కార్య క్రమంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజలు, మత్స్యకారులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-బిజినేపల్లి

మండల కేంద్రానికి చెందిన ఇటిక్యాల చెన్నయ్య(45) అనే వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుని కుటుంబాన్ని మండల రైతు సమితి అధ్యక్షులు నెల్లికంటి మహేశ్వర్ రెడ్డి ఆదివారం పరామర్శించి 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట ఎంపీటీసీ చీర్ణం బాలస్వామి రిజ్వాన్ అంజి, శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

మైసమ్మ దేవతకు జాతరకు తగ్గిన భక్తుల రద్దీ

నవ తెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని నాయనోని పల్లి గ్రామ శివారులో వెలసిన మైసమ్మ దేవత జాతర ప్రతి ఆదివారం జరుగుతుంది. ఈ జాతరకు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన వారే కాక హైదరాబాద్, జోగులాంబ గద్వాల, వనపర్తి, నాగర్‌కర్నూల్ నుంచే కాక ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూల్, ఆత్మకూర్, నంద్యాల నుంచి కూడా భక్తులు మైసమ్మ దేవత దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటారు. వర్షాలు పడడంతో భక్తుల రద్దీ తగ్గింది. ఈ వారం హుండీ ఆదాయం 84 వేల రూపాయలు వచ్చిందని, 3000మంది భక్తులు దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నట్లు ఆలయ ఈవో రంగారావు తెలిపారు.

నేడు ఛలో కలెక్టరేట్ : ఎస్ఎఫ్ఐ

కొల్లాపూర్ : విద్యారంగ సమస్యల పరిష్కారానికి భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నేడు(సోమవారం) ఛలో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.తారసింగ్ పిలుపునిచ్చారు. కొల్లాపూర్ మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఛలో కలెక్టరేట్ విజయ వంతం కావాలని ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయంబర్స్మెంట్ రూ.5,177కోట్ల విద్యార్థులకు విడుదల చేయాలన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన అమలు చేయాలన్నారు. పరాచాయని ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని విద్యార్థులకు మధ్యాహ్న నాన్యత్య భోజనం కల్పించాలన్నారు. అద్దె భవనంలో





నడుస్తున్న కేజీబీవీ గురుకులాలు కళాశాలలకి సొంత భవనం నిర్మించాలని డిమాండ్లతో ఈనెల 21న ఛలో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమానికి విద్యార్థులందరూ కొల్లాపూర్ మండల కేంద్రం నుండి అధిక సంఖ్యలో పాల్గొండాలని కోరారు. కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి రామకృష్ణ, డివిజన్ ఉపాధ్యక్షులు గోవర్ధన్, చంటి, ప్రవీణ్, శివ, శ్రీకాంత్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ టికెట్ కోసం ఎవరి ధీమా వారిదే..?

- టికెట్ కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి..!
- బీసీ కోటాలో టిక్కెట్ వస్తుందని నమ్మకంతో జైపాల్ యాదవ్..!

నవతెలంగాణ- కల్వకుర్తి





తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలకు మరో మూడు నెలల గడువు మాత్రమే ఉండడంతో పార్టీ టికెట్ కోసం పలువురు నాయకులు ముమ్మరంగా ప్రయత్నాలు మొదలుపెట్టారు. ముఖ్యంగా ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, ప్రస్తుత ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌లు పార్టీ టికెట్టుపై ఎవరికి వారే ధీమాతో ముందుకు సాగుతున్నారు. సీఎం కేసీఆర్ పలుమార్లు నిర్వహించిన సర్వేలో ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డికి ప్రజల మద్దతు లభించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే రాబోయే ఎన్నికలలో పార్టీ టికెట్ దక్కించుకుని ఎమ్మెల్యేగా గెలుపొందాలని ఆయన ప్రయత్నిస్తున్నారు. నియోజవర్గానికి చెందిన వివిధ గ్రామాల ముఖ్య నాయకులు రాబోయే ఎన్నికలలో ఎమ్మెల్యేగా పోటీ చేయాలని ఆయనపై ఒత్తిడి తెస్తున్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాత్రం బీసీ కోటాలో టికెట్ వస్తుందనే ధీమాతో ముందుకు సాగుతున్నారు. గత అసెంబ్లీ ఎన్నికలలో సైతం కసిరెడ్డి నారాయణరెడ్డి టికెట్ కోసం తీవ్రంగా ప్రయత్నించినప్పటికీ చివరి నిమిషంలో బీసీ కోటాలో టిక్కెట్ దక్కించుకొని కేవలం మూడువేల పై చిలుకు ఓట్లతో గెలుపొందారు. ఈసారి ప్రజలలో ప్రభుత్వం పై వ్యతిరేకత ఉందన్న విషయం గమనించిన పార్టీ అధిష్టానం గెలుపు గుర్రాల కోసం అన్వేషిస్తున్నట్లు ప్రచారం సాగుతుంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా 30మంది సిట్టింగ్‌లకు ఈసారి టికెట్ వచ్చేది డౌటే అనే సంకేతాలు వెలువడుతున్నాయి. దీంతో కల్వకుర్తి నియోజకవర్గంలో అధికార పార్టీ టికెట్ ఎవరికీ దక్కుతుంద నే విషయంపై జోరుగా చర్చ సాగుతుంది. ఈనెల 18 లేదా 19 తేదీలలో బీఆర్ఎస్ అభ్యర్థుల మొదటి జాబితా విడుదల అయ్యే అవకాశం ఉందన్న ప్రచారం సాగుతుంది.

రాజీవ్ గాంధీ 79వ జయంతి వేడుకలు

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

మాజీ మంత్రి నాగం జనార్దన్‌రెడ్డి ఆదేశాల అనుసారంగా ఆయన స్వగృహంలో ఆదివారం కాంగ్రెస్ నియోజకవర్గ శ్రేణులతో డాక్టర్ నాగం శశిధర్‌రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు యువనేత ఆధ్వర్యంలో దివంగత నేత, మాజీ ప్రధానమంత్రి, రాజీవ్ గాంధీ 79వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ ఈ దేశ సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించి దేశ అభివృద్ధికి పాటుపడ్డాడన్నారు. భారతదేశానికి గర్వకారణంగా ఇస్రో సంస్థ అంతరిక్షంలోకి రాకెట్ పంపిస్తుందంటే సాంకేతిక పరిజ్ఞానం ఎంతో మెరుగుపడిందన్నారు. ఆ ఘనత కూడా మనకే కాంగ్రెస్‌కే దక్కిందన్నారు. అనంతరం జిల్లా ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీసీసీ జనరల్ సెక్రెటరీ అర్థం రవి, మున్సిపల్ టౌన్ అధ్యక్షులు తిమ్మాజిపేట పాండు, తాడూరు మండల అధ్యక్షులు, ఐతోలు లక్ష్మయ్య, తెలకపల్లి మండల అధ్యక్షులు సంతోష్ రావు, కౌన్సిలర్ ఎండి.నిజాముద్దీన్, సుల్తాన్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

బిజినేపల్లి : మండల కేంద్రంలో స్థానిక నేతాజీ యూత్ క్లబ్‌లో ఆదివారం బిజినేపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మిద్దె రాములు ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగం శశిధర్ రెడ్డి, డీసీసీ జనరల్ సెక్రెటరీ అర్థం రవి, మున్సిపల్ టౌన్ అధ్యక్షులు తిమ్మాజిపేట పాండు, ఆదివాసి గిరిజన రాష్ట్ర కార్యదర్శి వాళ్ళ నాయక్, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారి పర్వతాలు, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె మల్లేష్, టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి మద్దెల చంటి, బిజినేపల్లి ఎస్సీ సెల్ అధ్యక్షులు పరశు రాములు, తాడూరు మండల్ అధ్యక్షులు ఐతోలు లక్ష్మయ్య, తెలకపల్లి మండల అధ్యక్షులు సంతోష్ రావు, సుల్తాన్, శ్రీపురం సత్యం, మాజీ ఉపసర్పంచ్ గంగనమని కురుమయ్య, బిజినేపల్లి సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ మిద్దె సూరి పాల్గొన్నారు.

మండల పరిధిలోని వట్టెం జవహర్ నవోదయ పాఠశాలలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతిని జాతీయ సద్భావన దిన వేడుకలు వట్టెం జవహర్ నవోదయ విద్యాలయలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ పి.జానకిరాములు ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నవోదయ విద్యాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కొల్లాపూర్ : కొల్లాపూర్ పట్టణంలో మాజీ ప్రధాని, భారత రత్న రాజీవ్ గాంధీ 79వ జయంతి సందర్భంగా ఆదివారం నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు టీపీసీసీ సభ్యులు చింతలపల్లి జగదీశ్వర్ రావు ముఖ్యఅతిథిగా హాజరై రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ జగదీశ్వరుడు, రాష్ట్ర మైనారిటీ ప్రధాన



కార్యదర్శి ఖాదర్ పాషా, నాగర్‌కర్నూల్ జిల్లా మైనారిటీ నాయకులు యూనుస్, కొల్లాపూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ యాదవ్, టౌన్ అధ్యక్షులు కాంతారావు, టౌన్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కురుమయ్య, టౌన్ మైనారిటీ అధ్యక్షులు జహంగీర్, కాంగ్రెస్ నాయకులు పుట్టపాగ చిన్న రాముడు, కురుమయ్య, మండల ప్రధాన కార్యదర్శి రాజేష్, జిల్లా, తాలుక, మండల, గ్రామ కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మండల కాంగ్రెస్ నాయకులు ఆదివారం దేశ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కేకుకట్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ యువ నాయకులు మాజీ ఎంపీటీసీ దండు నరసింహ, దేవుని తిరుమలాపూర్ సర్పంచ్ సత్యం, ఎంపీటీసీలు రవికుమార్, శశికళ, శివశంకర్, ఉప సర్పంచులు మాషన్న శ్రీనివాస్ యాదవ్, మల్లేష్ యాదవ్, వార్డు సభ్యులు మహేష్ ఆచారి, కాంగ్రెస్ నాయకులు జంగయ్య ఆచారి, ముచ్చర్లోతు శంకర్, గాదరి చంద్రశేఖర్, డబల్ రొట్టె బాబా, బొల్లె విష్ణు, బైరాజు, తిరుపతయ్య మోహన్ గౌడ్ పాల్గొన్నారు.







కార్మిక హక్కులని కాలరాస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు : సీఐటీయూ

నవతెలంగణ -పెంట్లవెల్లి

కార్మిక హక్కులని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు డి.ఈశ్వర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణంలో గ్రామ పంచాయతీ కార్మికులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులని కాలరాస్తున్నాయన్నారు. కార్మిక హక్కుల సాధన కోసం ఐక్యంగా ఉద్యమించాలని వారు కార్మికులకు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 44 కార్మిక చట్టాలని నాలుగు కోడ్‌లుగా చేసి పెట్టుబడిదారులకు ఊడిగం చేయిస్తుందని వారు విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర కార్మిక వ్యతిరేక విధానాలపై కార్మిక వర్గం సంఘటితం కావాల్సిన అవసరం ఉందన్నారు. సంపద సృష్టిస్తున్న కార్మికుల శ్రమ దోపిడి చేసి, పెట్టుబడిదారులకు రాయితీ ఇచ్చి ధనవంతులను ఇంకా ధనవంతులను చేసి కార్మిక వర్గానికి ఇబ్బందులకు గురి చేస్తున్నాయన్నారు. పెట్టుబడిదారీ విధానాలకు వ్యతిరేకంగా కార్మికవర్గం ఐక్యం కావాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల కమిటీని ఏర్పాటు చేశారు. అధ్యక్షురాలుగా చిట్టెమ్మ, ఉపాధ్యక్షులుగా కృష్ణయ్య, కార్యదర్శిగా



చంద్రయ్య, సహాయ కార్యదర్శిగా చాలమ్మ, కోశాధికారిగా ఏదుల లక్ష్మి, 11 మందితో కమిటీని వేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, ఈశ్వర్, చెన్నమ్మ, బత్తిని లక్ష్మి, శివమ్మ, మండలంలోని గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

విత్తన శుద్ధితోనే అధిక పంట దిగుబడి..

నవతెలంగాణ-ఊరుకొండ :

పంట సాగులో ప్రధానమైన ప్రథమ భాగం విత్తన శుద్ధి అని.. విత్తన శుద్ధి ద్వారా అధిక పంట దిగుబడి వస్తుందని కేవీకే పాలెం విద్యార్థులు అన్నారు. ఊరుకొండ మండల పరిధిలోని గుడిగానిపల్లి గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో గ్రామీణ వ్యవసాయ అనుభవ కార్యక్రమం విద్యార్థుల సమక్షంలో గ్రామ రైతులకు విత్తన శుద్ధి గూర్చి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరి పంటను తీసుకున్నట్లు అయితే మెట్ట నారుమళ్లకు అయితే కిలో విత్తనానికి 3గ్రాములు కార్బెండాజిమును తడితో పట్టించి ఆరబెట్టి నారు మడిలో చల్లుకోవాలన్నారు. అదే దమ్ము నారు మడులకు లీటరు నీటికి 1గ్రాము కార్బెండాజీమ్ కలిపిన ద్రావణంలో 24గంటలు నానబెట్టి, తరువాత మండే కట్టిన మొలకలను నారుమడిలో చల్లుకోవాలనీ, కిలో విత్తనాలకు లీటరు ద్రావణం సరిపోతుందనీ వారు తెలిపారు. నిద్రా వస్తను తొలగించడానికి లీటరు



నీటికి, తక్కువ నిద్రావస్థ (2-3 వారాలు) ఉన్న విత్తనాలకైతే 6.3మిల్లీ లీటరు, ఎక్కువ నిద్రావస్థ (4-5వారాలు) ఉన్న విత్తనాలకైతే 10మిల్లీ లీటరు గాడ నత్రికామ్ల కలిపి ఆ ద్రావణంలో 24గంటలు నానబెట్టి కడిగి మండే కట్టాలనీ సూచించారు. దీని వలన ప్రధాన పొలంలో సంభవించే పురుగుల బెడదను, నేల, విత్తనాల ద్వారా సంక్రమించే వ్యాధులు అరికట్టవచ్చునీ తెలిపారు. విత్తన శుద్ధితో పంట దిగుబడిలో వృద్ధి సాధించవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం పాలెం, గ్రామీణ వ్యవసాయ అనుభవ విద్యార్థులు అమూల్య, హరీష, అశ్విని శెట్టి, చందన, అశ్విజ సభ పాల్గొన్నారు.

'బీఆర్ఎస్ మోసపూరిత చర్యులు మానుకోవాలి'

ఊరుకొండ : బీఆర్ఎస్ మోసపూత చర్యలు మానుకోవాలని ఇప్పపహడ్ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ బీసీ సెల్ మండల అధ్యక్షులు కుంభగోని వెంకటయ్య గౌడ్, సేవాదళ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇప్పపాడు యాదయ్యలు అన్నారు. బీఆర్ఎస్ వాళ్ళనే తీసుకెళ్లి మరొకసారి కండువా కప్పేసి మసిపూసి మారడు కాయలు అమ్మినట్లు ఉందని విమర్శించారు. ఆదివారం వారు విలేకర్లతో మాట్లాడుతూ మోసపూరిత చర్యలు మానుకోకపోతే తగిన గుణపాఠం తప్పదన్నారు. కాంగ్రెస్‌కు సంబంధించిన వారు ఒక్కరు కూడా బీఆర్ఎస్‌లో చేరలేదన్నారు. ఎలక్షన్లు సమీపిస్తున్న వేళ మరోసారి ప్రజలను మోసంచేసేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. బీఆర్ఎస్‌కు చెందిన వారికి మళ్లీ కండువాలు కప్పి ప్రజలను



తప్పుదోవ పట్టిస్తుందన్నారు. బీఆర్ఎస్‌కు రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెబుతామన్నారు. బీఆర్ఎస్‌కు చెందిన వారే కాంగ్రెస్‌లో చేరడానికి రెడీగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

బాధితునికి ఎల్ఓసీ లెటర్ అందజేత

నవ తెలంగాణ-బిజినేపల్లి



మండలంలోని వెలుగొండ గ్రామ నివాసి అయిన ఉప్పరి చిన్న భీమయ్య మెదడు ఇన్ఫెక్షన్‌తో బాధపడుతుంటే స్థానిక బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి దృష్టికి తీసుకుపోగా ఆయన వెంటనే స్పందించి రూ.3లక్షల ఎల్ఓసి లెటర్‌ను అందజేశారు. వారి ఆర్థిక పరిస్థితి బాగాలేక మెరుగైన చికిత్స చేయించుకోలేని స్థితిని గమనించి స్థానిక ఎమ్మెల్యే సౌ హృదయంతో ఆలోచించి వారికి ఎల్ఓసి లెటర్‌ను భీమయ్య అల్లుడు ఆంజనేయులుకు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పులిందర్ రెడ్డి, వట్టెం ఎంపీటీసీ తిరుపతిరెడ్డి, వెలుగొండ గ్రామ బీఆర్ఎస్ నాయకులు నాగిరెడ్డి, సుదర్శన్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవ తెలంగాణ-బిజినేపల్లి



మండలంలో జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 2003-04 విద్యా సంవత్సరంలో చదివిన శ్రీను అనే మిత్రుడు ఇటీవల కాలంలో అనివార్య కారణాలవల్ల చనిపోయాడు. శ్రీను మరణం తన భార్య బిడ్డకు, కుటుంబానికి, బంధుమిత్రులకు ఎంతో వేదనకు గురిచేసింది. శ్రీనుకు మూడు నెలల బాలుడు ఉన్నాడు. వారిది నిరుపేద కుటుంబం. అందుకోసం ఆ కుటుంబానికి తమవంతుగా సాయం చేయాలని భావించిన పదవ తరగతి మిత్రులందరూ కలిసి లక్ష రూపాయల వరకు సేకరించారు. ఈ లక్ష రూపాయల్లో కొంత అమౌంట్ శీను భార్యకు ఇచ్చారు. మిగతా అమౌంటు బాబు పేరు మీద Fixed Deposite చేస్తున్నారు. భవిష్యత్తులో ఎలాంటి ఆపద ఉన్న మేమున్నామనే భరోసా కూడా ఇచ్చారు. శీను భార్య భావోద్వేగంతో మీరు చేసిన ఈ సాయం ఎప్పటికీ మర్చిపోలేనని చెప్పింది. 2003-04 పదవ తరగతి బ్యాచ్ మిత్రులు ఇలాంటి మంచి కార్యక్రమాలు ఇంతకుముందు చేసిన సంఘటనలు ఉన్నాయి.

మాదిగ జాగృతి సంఘం జిల్లా కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

సెంట్రల్ కమిటీ మెంబర్ రాధాకృష్ణ మహారాజ్ ఆధ్వర్యంలో జిల్లా మాదిగ జాగృతి సంఘం కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కన్వీనర్‌గా బోనసి విష్ణు, కో-కన్వీనర్లుగా కొంగరి జానయ్య, గుడిపల్లి నిరంజన్, రామచందర్, కోశాధికారిగా మిద్దె సైదులు, సభ్యులుగా మహేష్, విజయ్ మహారాజ్, రాధాకృష్ణ, దశరథ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సాయి మహరాజ్, సురేష్, బాలకృష్ణ, రమేష్, హరిబాబు, మొగులయ్య పాల్గొన్నారు.

గెల్వ లాంబ బ్రహ్మోత్సవాల కార్యచరణ సమావేశం

నవతెలంగాణ-వంగూరు

ఆలయ కమిటీ చైర్మన్ అందుగుల వెంకటస్వామి కమిటీ సభ్యులు, గ్రామ పెద్దల సమక్షంలో ఆదివారం సమావేశాన్ని నిర్వహించారని చైర్మన్ తెలిపారు. ఈ సమావేశంలో హుండీ లెక్కింపు, టికెట్ల వేలం, కొబ్బరికాయల వేలం, వేశారు. ఈ సంవత్సరం అమ్మవారి హుండీ ఆదాయం రూ.1లక్ష 220 రాగ, టికెట్ల వేలంలో గెల్వ లాంబ యూత్ రూ.13,1000లకు తీసుకున్నారు. అదేవిధంగా కొబ్బరికాయల వేలంలో కర్నాటి బాలయ్య రూ.45వేలకు తీసుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ చైర్మన్ ,కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, వ్యాపారస్తులు, యువజన సంఘాలు పాల్గొన్నారు.

గృహలక్ష్మి దరఖాస్తుల పరిశీలన

నవతెలంగాణ-బల్మూరు



గృహలక్ష్మి దరఖాస్తులకు సంబంధించి మండల పరిధిలోని కొండనాగుల గ్రామపంచాయతీలో గృహలక్ష్మి పథక ఫీల్డ్ వెరిఫికేషన్ నిర్వహించారు. డీఎల్‌పీఓ వెంకటయ్య మాట్లాడుతూ అర్హులైన లబ్దిదారులను గుర్తించడంలో జాగ్రత్తగా నిజాయితీగా వ్యవహరించాలని సూచించారు. సంబంధిత మండల పంచాయ తీ అధికారి ఆధ్వర్యంలో పరిశీలించారు. ఆర్సీసీ కలిగిన ఇండ్ల వారు అనర్హులని వస్తుందన్నారు. స్థానికంగా నివాసం ఉండి ఖాళీ స్థలం ఉన్నటువంటి వారు అర్హులని తెలిపారు. తప్పనిసరిగా కుటుంబంలో రేషన్ కార్డు కలిగి ఉండాలన్నా రు. గుడిసెలలో, మట్టి మిద్దెలలో, సిమెంట్ రేకులు, ఇనుప రేకులు కలిగి ఉండి ఖాళీ స్థలం ఉన్న వ్యక్తులందరూ కూడా గృహలక్ష్మి పథకానికి అర్హులుగా జీవో నెంబర్ 25 ద్వారా ప్రభుత్వ నిర్దేశించిందన్నారు. 58, 59 జీవో ప్రకారం గతం లో లబ్ది పొందని పక్షంలో కచ్చితంగా వారిని అర్హులు చేయాలని సూచించినం దున తప్పనిసరిగా పై నియమాలు కలిగిన వారందరినీ కూడా గృహలక్ష్మి పథకం కింద అర్హత ఉన్నవారిగా పరిగణించబడునని తెలిపారు. గ్రామాలలో ఫీల్డ్ వెరిఫికేషన్ చేసేటప్పుడు పకడ్బందీగా సర్వే చేయాలని, ఇట్టి సర్వే రేపు సాయంత్రంలోగా పూర్తిచేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి కే.వెంకటయ్య, మండల పంచాయతీ అధికారి చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శులు ప్రవీణ్, చందు గ్రామపంచాయతీ సిబ్బంది ఉన్నారు.

బీఆర్ఎస్ పార్టీలోకి చేరిక



ధరూర్ : గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు ధరూర్ మండల పరిధిలోని నీలహళ్లి గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు, రంగస్వామి, శివ గణేష్ అశోక్ రాజు రామాంజనేయులు, సుజాత సవరమ్మ, పావని, రత్నమ్మ, బీజేపీని విడిచి తెలంగాణ రాష్ట్రంలో అమల వుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని బల పరుచుట కు బీఆర్ఎస్ పార్టీలోకి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వీరితోపాటు ఎల్లప్ప, శివప్ప, ముంజుళ మంజుల జ్యోతి పావని, రమేష్ , హనుమాన్ నరసమ్మ ఖాజా, దేవదాస్, వీరితోపాటు దాదాపు 50 మంది టిఆర్ఎస్ పార్టీలోకి చేరారు వీరికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఎమ్మెల్యే ఆహ్వానించారు. అలాగే మండలంలోని మన్నా పురం గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు, నడిగడ్డ హక్కుల పోరాట సమితి సభ్యులు, గోపాల్ కొంతమంది కలిసి ఆ పార్టీని విడిచి తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయా కార్యక్రమాల్లో వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి ధరూర్ మండల పార్టీ అధ్యక్షుడు డీ.ఆర్ విజయ్, సర్పంచ్, బీఆర్ఎస్ నాయకులు హనుమంతు, చరణ్, గోవిందు నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు, మున్సిపల్ చైర్మన్ బీ.ఎస్ కేశవ్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట రాములు, దర్శెల్లి పూడూరు చిన్నయ్య నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మాంటిస్సోరి పాఠశాలలో 'నాగులచవితి '



అలంపూర్ : పట్టణంలోని మాంటిస్సోరి పాఠశాలలో ఆదివారం నాగులచవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నాగులచవితి వేడుకలను పురస్కరించుకొని విద్యార్థిని , విద్యార్థులు సాంప్రదాయ దుస్తులతో ప్రార్థనా కార్యక్రమానికి చేరుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పీ. నాగలక్ష్మి పుట్టలో పాలు పోసి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఉపాధ్యాయులు నాగుల చవితి విశిష్టతను విద్యార్థులకు వివరించారు. పాఠశాల డైరెక్టర్ కెఎస్ వీ.రవి ప్రకాశ్ ఈ పూజలో పాల్గొని విద్యార్థులకు, ఉపాధ్యాయులకు నాగులచవితి శుభాకాంక్షలు తెలిపారు. చివరగా విద్యార్థులు పూజాప్రసాధాలు పంచిపెట్టారు.

బలహీన వర్గాల్లో ఆత్మస్థైర్యాన్ని నింపిన యోధులు పూలే, అంబేద్కర్ : ఎమ్మెల్యే



క్రిష్ణా : బడుగు, బలహీన వర్గాల్లో ఆత్మస్థైర్యాన్ని నింపిన పోరాట యోధులు పూలే ,అంబేద్కర్‌లేనని స్థానిక మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. ఆదివారం క్రిష్ణా మండలంలోని మూడుమల్ గ్రామంలో గ్రామ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పూలే, అంబేద్కర్ విగ్రహావిష్కరణ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. పీడత వర్గాల ప్రజల కోసం ఎంతో పోరాటాలు చేసి బడుగు బలహీన వర్గాల్లో జీవితాల్లో పూలే అంబేద్కర్లు వెలుగులు నింపారన్నారు, శతాబ్దల క్రితమే దేశంలో కుల వ్యవస్థ నిర్మూలన కోసం పోరాడిన యోధుడు పూలే అని, అంబేద్కర్ బడుగుల కోసం అనుక్షణం పరితపించారన్నారు. విద్య ద్వారానే సమాజంలో మార్పు తీసుకురావచ్చని, పూలే అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. ముందుగా గ్రామ యువకులు, నాయకులు కలిసి మహా ర్యాలీని నిర్వహించారు.అనంతరం ఎమ్మెల్యే పూలే,అంబేద్కర్ విగ్రహావిష్కరణ చేసి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు దళిత బహుజన సంఘం నాయకులు, విద్యావంతులు మేధావులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సర్వశ్రీ హెర్బల్ ఉత్పత్తుల స్టోర్ ప్రారంభం



క్రిష్ణా : మండల కేంద్రంలో సర్వశ్రీ హెర్బల్ ఉత్పత్తుల స్టోర్‌ను ప్రారంభించారు. ఆదివారం మండల కేంద్రంలో ఎండి మదీనా అర్బన్ స్టోర్ నిర్వాహకులు అక్తర్ పాషా మాజీ సర్పంచ్ మహాదేవ్ కలిసి ప్రారంభించారు, తదనంతరం ఆయన మాట్లాడుతూ సహజంగా చెట్లు, మూలికల నుంచి చేసిన వస్తువులు ఈ షాపులో అతి తక్కువ ధరలకు అందిస్తున్నట్లు ఇంటిలో ప్రతిరోజు వాడే వస్తువుల నుంచి పశువులకు, వ్యవసాయానికి సంబంధించిన ఎన్నో న్యాచురల్ ఉత్పత్తులు ఈ షాపులో అందుబాటులో ఉన్నాయని ఈ వస్తువులు ఆరోగ్యానికి ఎంతో మేలుని చేకూరుస్తాయని తెలిపారు.

గృహలక్ష్మి దరఖాస్తుల పరిశీలన



ఊట్కూర్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకం దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరుగుతుందని ఎంపీడీవో కాళప్ప అన్నారు. ఆదివారం మండలంలోని పగిడిమారి, ఓబ్లా పూర్ ,ఆమీన్‌పూర్ గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం నిర్ధారించిన మార్గదర్శకులకు అనుగుణంగా గృహలక్ష్మి దరఖాస్తులను పరిశీలించడం జరుగుతుందన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

మదనాపురం : మండలంలోని అజ్జకోలు గ్రామానికి చెందిన ఎద్దుల కొండన్న(88) వ్యక్తి ఆదివారం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సర్పంచ్ వాకిట బ్రహ్మమ్మ సత్యం నాయకులతో కలిసి కుటుంబాన్ని పరామర్శించారు. మృతదేహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని నెలకొల్పారు. వీరి వెంట రాజిరెడ్డి, జయచందర్, పరుషరామ్, గ్రామస్తులు ఉన్నారు.

పోలీస్ జాగిలాల గదులను పరిశీలించిన ఎస్పీ



నారాయణపేట టౌన్ : పట్టణంలోని సుభాష్ రోడ్లోని పత్తి బజార్ కాలనీలో పాత పోలీస్ స్టేషన్ క్వార్టర్స్ ఖాళీ స్థలంలో పోలీసు జాగిలాల కోసం ఏర్పాటు చేస్తున్న నూతన గదులను ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు ఆదివారం పరిశీలించారు. ఖాళీ స్థలం మొత్తం క్లీన్ చేయించాలనీ, మొక్కలు నాటాలని హెడ్ కానిస్టేబుల్ రాములు కు సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నారాయణపేట జిల్లాలో పోలీస్ జాగిలాలను జిల్లా కేంద్రంలోనే అతి త్వరలో ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. జిల్లా భద్రత,రక్షణకు జిల్లాలో దొంగతనాలు, హత్యలు, మాదకద్రవ్యాలను తదితర వాటిని త్వరితగతిన గుర్తించే విధంగా పోలీసులకు అందుబాటులో ఉండే విధంగా పోలీస్ జాగిలాలను జిల్లా కేంద్రంలోనే ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఎస్పీతో పాటు డీఎస్పీ కే. సత్యనారాయణ, ఆర్ఎస్ఐ శివ శంకర్, హెచ్ సీ రాములు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలను టీచర్లుగా మార్చిన ఘనత ముఖ్యమంత్రిదే

- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి





నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

అంగన్‌వాడీలను టీచర్లుగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌దే ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. గద్వాల జిల్లా కేంద్రంలోని జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో గద్వాల పట్టణం, గద్వాల మండలం అంగన్‌వాడీ మహిళలు, ఏఎన్ఎంలు, ఆశీర్వాద సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అంగన్వాడీ టీచర్లను, ఆయాలను, గుర్తించి వారికి సముచిత స్థానం కల్పించి వారి గౌరవం పెంచే విధంగా వారి జీతాలను కూడా పెంచి వారికి ప్రాధాన్యత కల్పించడం జరిగిందన్నారు. ప్రతి గ్రామంలో అంగన్వాడీ భవనాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నేతృత్వంలో అన్ని వర్గాల ప్రజలకు ప్రాధాన్యత ఇస్తూ పార్టీలకతీతంగా అన్ని సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ఎలాంటి మధ్యవర్తి లేకుండా లబ్ధిదారులకు ప్రతి లబ్ధిదారుకి లబ్ధి పొందే విధంగా తీస్తున్న ఏకైక నాయకుడు కేసీఆర్ గారిని చెప్పారు. గద్వాల టౌన్ లో గతంలో కన్నా భిన్నంగా నేడు అన్ని వార్డులలో సిసి రోడ్డు నిర్మాణంలో డ్రైనేజీ నిర్మాణంలో పార్కులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పట్టణ అభివృద్ధిలో భాగంగా కొత్త బస్టాండు, ఇంటిగ్రేట్ మార్కెట్ , ఇండో ఆడిటోరియం సెంటర్ లైటింగ్ ఇలా అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకోవడం జరుగుతుందని తెలిపారు. భవిష్యత్‌లో గద్వాల పట్టణాన్ని మరింత అభివృద్ధిగా తీర్చిదిద్దే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఆర్టీసీలను ప్రభుత్వంలో విలీనం చేయడం జరిగిందని, భవిష్యత్‌లో మిమ్మల్ని కూడా ప్రభుత్వ ఉద్యోగులుగా మార్చే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. వివిధ పార్టీల నాయకులు కులాలు, మతాల పేరుతో చిచ్చు పెట్టడానికి వస్తారని, కావున ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి వారికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. సీఎం కేసీఆర్‌ని, తనను మరొక్కసారి ఆశీర్వదించాలని కోరారు. మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ గతంలో అంగన్వాడీ టీచర్లు , ఆయాలు, ఏఎన్ఎంలను గత ప్రభుత్వాలు వారి సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. త్వరలోనే వాటిని కూడా రాష్ట్ర ప్రభుత్వం పరిశీలించి మీకు అండగా ఉంటుందన్నారు. మీకు ఏదైనా సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురండి వాటిని వెంటనే ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించే విధంగా తన వంతు కృషి చేస్తానని అన్నారు. అంగన్వాడీ టీచర్ల , ఏఎన్ఎంలు, ప్రతి ఒక్కరూ త్వరలో జరగబోయే ఎన్నికలలో సీఎం కేసీఆర్ ని ఎమ్మెల్యేని మరొసారి ఆశీర్వదించాలని కోరారు. ఎమ్మెల్యే సతీమణి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ పాలనలో మహిళలకు అనేకమైన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. మహిళల రక్షణ కొరకు షీ టీంలు, ఏర్పాటుచేసి మహిళలకు అండగా నిలిచిన ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలిపారు. కరోనా కష్ట సమయంలో కూడా ఎంతోమంది కరోనా రోగులతో బాధపడుతున్న అంగన్వాడీ టీచర్లు ఆయాలు, ఏఎన్ఎంలు తమ ప్రాణాలకు తెగించి విధులు నిర్వహించి ప్రజల ప్రాణాలను కాపాడే కొరకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బీ.ఎస్ కేశవ్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట రాములు, కురుమన్నధర్మ నాయుడు గంట రమేష్, మహిళా నాయకురాలు రాధా ,రాధా, అంగన్వాడి జిల్లా అధ్యక్షురాలు ఇందిరమ్మ నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి : ఎమ్మెల్యే

గట్టు : బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలం కేంద్రంలోని మండలం పరిషత్ కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేసి బీసీ కుల వృత్తుల వారికి లక్ష రూపాయల చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి హాజరై మాట్లాడారు. గట్టు మండలంలోని బీసీ కుల వృత్తుల వారికి 65 మందికి లక్ష రూపాయల చెక్కులను అందజేసినట్లు పేర్కొన్నారు. గతంలో ఎన్నడూ ఎప్పుడు లేని విధంగా ఏ ప్రభుత్వాలు కూడా ఇలాంటి ఆలోచన చేయలేదని, బడుగు, బలహీన వర్గాలు ఆర్థికంగా ఎదగాలని అహర్నిశలు కృషి చేస్తున్న ఏకైక నాయకుడు సీఎం కేసీఆర్ అని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ కులాలను గౌరవిస్తూ వారి కుల వృత్తులను పూర్వ వైభోగం వచ్చే విధంగా కృషి చేయడం జరుగుతుంది మత్స్యకారులకు చాపలు మోటార్ వాహనాలు, పంపిణీ చేశారు. చేనేత కార్మికులకు అనేకమైన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వాటిని అమలు చేసి చేనేత కార్మికులు మరణిస్తే వారి కుటుంబానికి చేనేత బీమా కింద ఐదు లక్షలను ప్రభుత్వం తరఫున అందించడం జరుగుతుందన్నారు. కల్లు గీత కార్మికులకు, గొల్ల కురుమ సోదరులను సీఎం కేసీఆర్ పాలనలో స్వర్ణ యాగం అన్నారు. సమైక్య పాలనలో విధ్వంసం నేడు వికాసం అని గుర్తు చేశారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో ఉంది.రాష్ట్రంలో గట్టు మండలం చిట్టచివరి ప్రాంతమైన కూడా రాష్ట్రవ్యాప్తంగా ఏ విధంగా సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయో అదేవిధంగా కూడా గట్టు మండలంలోని చిట్టచివరి ప్రాంతాల వరకు తెలంగాణ రాష్ట్రంలో అమలు చేసి సంక్షేమ పథకాలు అమలు కావడం జరుగుతుందన్నారు. అనేక సంక్షేమ పథకాలను సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టి పార్టీలకు అతీతంగా తెలంగాణ రాష్ట్రంలో పుట్టిన ప్రతి బిడ్డకు సంక్షేమ ఫలాలు అందే విధంగా ఎలాంటి లేకుండా మధ్యవర్తి లేకుండా నేరుగా లబ్ధిదారులు లబ్ధి పొందే విధంగా కృషి చేస్తున్న ఏకైక నాయకుడు కేసీఆర్ అని స్పష్టంగా చెప్పారు. ఎస్సీ, బీసీ ,మైనార్టీ, ఎస్టి అన్ని వర్గాల ప్రజలకు ప్రాధాన్యత కల్పిస్తూ వారి ఆర్థిక అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తూ వారి కోసం అనేకమైన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రతి ఒక్కరూ ఎదగాలని ప్రతి ఒక్కరూ సంతోషాలతో తెలంగాణ రాష్ట్రంలో ఉండాలని బంగారు తెలంగాణ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. త్వరలోనే దళిత బంధు, గృహలక్ష్మి, మైనార్టీ బంధు, పథకాలు అమలు కావడం జరుగుతుంది. ఎవరు అధైర్య పడకండి ప్రతి ఒక్కరికి విడతల వారీగా రావడం జరుగుతుంది ఈ పథకాలన్నీ నిరంతర ప్రక్రియ కావున ప్రతి ఒక్కరూ అందించడమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య లక్ష్యం అని పేర్కొన్నారు. లబ్ధిదారులు సీఎం కేసీఆర్ గారికి, ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపి బీఆర్ఎస్ పార్టీకి రుణపడి ఉంటామని తెలిపారు. ప్రతి ఒక్కరూ మరొకసారి సీఎం కేసీఆర్‌ని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్ గౌడ, ఎంపీపి విజయ్, వైస్ ఎంపీపీ సుమతి, మండలం పార్టీ అధ్యక్షుడు రామకృష్ణ రెడ్డి, మండల సర్పంచులు సంఘం అధ్యక్షుడు హనుమంతు నాయుడు, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీ మండలం కో ఆప్షన్ నెంబర్ , బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత నాగర్ దొడ్డి వెంకట రాములు, బీఆర్ఎస్ నాయకులు రామాంజనేయులు గద్వాల తిమ్మప్ప బజారి, రాము, హనుమంత్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, శివరాం రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, సురేష్, శ్రీనివాస్ రెడ్డి, నరేందర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, మేస్త్రీ తిమ్మప్ప, వెంకటేష్ , తిమ్మప్ప, ఆనంద్, నర్సింహులు, నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

దేశానికి తిండి పెట్టె రైతులను సంక్షోభంలోకి నెట్టొద్దు

- పాలమూరు అధ్యయన వేదిక ఉమ్మడి జిల్లా కన్వీనర్ ఎం. రాఘవాచారి



మరికల్ : మండలంలోని చిత్తనూరు ఇథనాల్ కంపెనీని రద్దు చేయాలని ఇథనాల్ కంపెనీ ఎదురుగాఎక్లాస్పూర్ గేట్ దగ్గర ఆదివారము ధర్నా నిర్వహించారు జులై 1 నుండి జరుగుతున్న నిరవధిక రిలే ధర్నాలు 50 రోజులకు చేరుకున్న.ఆ ధర్నాకు ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ నాగేష్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాలమూరు అధ్యయన వేదిక ఉమ్మడి జిల్లా కన్వీనర్ ఎం. రాఘవాచారి, కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి ఆల్ ఇండియా కన్వీనర్ బండారి లక్ష్మయ్య, తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కన్వీనర్ నాగభూషణం, కుల నిర్మూలన పోరాట సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు డి. చంద్రశేఖర్, జిల్లా నాయకులు మహదేవ్, చైతన్య మహిళా సంఘం రాష్ట్ర కోకన్వీనర్ శ్రీదేవి,వ్యవసాయ శాస్త్రవేత్త శివారెడ్డి, తెలంగాణ ప్రజల పార్టీ అధ్యక్షులు మురళీధర్ గుప్తా, పాలమూరు అధ్యయన వేదిక జిల్లా కన్వీనర్ ఎం. వెంకట రాములు,నాయకులు కేసి. వెంకటేశ్వర్లు, టీవీవీ నాయకులు నాగన్న, తెలంగాణ ప్రజా ఫ్రంట్ గద్వాల జిల్లా నాయకులు ప్రభాకర్, తెలంగాణ విద్యావంతుల వేదిక నాయకులు బైరెడ్డి సతీష్,రైతు సంఘం నాయకులు సుదర్శన్, చిత్తను యువక మండలి నాయకులు మురళి, ఎక్లాస్పూర్ యువక మండలి నాయకులు రామచంద్రయ్య, మధు, మల్లేష్, కే ఏ ఎన్ పి ఎస్ వనపర్తి జిల్లా కన్వీనర్ ఈరపాగ గోవిందు తదితరులు పాల్గొని మాట్లాడారు. ఇథనాల్ కంపెనీ కి వ్యతిరేకంగా ప్రజలు, రైతులు పోరాడుతున్నప్పటికీ స్థానిక ఎమ్మెల్యే గాని, జిల్లా కలెక్టర్ గాని, జిల్లా మంత్రి గానీ స్పందించకపోవడం ధారుణం అన్నారు.ఇథనాల్ కెమికల్ కంపెనీ వల్ల భవిష్యత్తులో ఆహార కొరత ఏర్పడి ప్రజలకు తినడానికి బియ్యము, మొక్కజొన్న గోధుమలు తదితర ఆహార ధాన్యాల లేకుండాపోతాయన్నారు. అంతేకాకుండా ప్రజలు విపరీతమైన సమస్యలలో కొట్టుమిట్టాడే పరిస్థితి వస్తుంది. భూములన్నింటినీ పెట్టుబడిదారులకు అప్పగించడానికి, వ్యవసాయాన్ని నాశనం చేయడానికి, రైతుల బతుకులు విధ్వంసానికి గురిచేయడానికి ఇథనాల్ కెమికల్ పరిశ్రమ ఏర్పాటు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇథనాల్ పరిశ్రమను స్థాపించడం అంటే భవిష్యత్ తరాల జీవించే హక్కును కాలరాయడమే అవుతుంది. రేపు అసెంబ్లీకి జరగబోయే ఎన్నికలలో కేంద్రంలో ఉన్న బిజెపి గాని, రాష్ట్రంలో ఉన్న బీఆర్ ఎస్ , ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ గానీ ఇథనాల్ కంపెనీ విషయంలో యజమానుల వైపు ఉంటారా లేదా ప్రజల వైపు ఉంటారా తేల్చుకోవాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. తెలంగాణ సమాజం ఊరుకోదు. తప్పకుండా పాలకవర్గ ప్రభుత్వాలను ప్రశ్నించి పోరాటాల ద్వారా ఏదైనా సాధించుకునే అవకాశం ఉంది. కాబట్టి ఇప్పటికైనా వెంటనే ఇథనాల్ కెమికల్ ఫ్యాక్టరీని రద్దుచేసి వ్యవసాయాన్ని, రైతుల జీవించే హక్కును కాపాడాలని అన్నారు.

బీఆర్ఎస్ నూతన కార్యాలయం ప్రారంభం



అయిజ : మండలం, మున్సిపాల్టీలో నూతన బీఆర్ఎస్ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి అలంపూర్ శాసన సభ్యులు డాక్టర్ వి.యం. అబ్రహం ముఖ్య అతిథిగా హాజరై బీఆర్ఎస్ కార్యాలయంను ప్రారంభించారు. కార్యాలయం ప్రత్యేక ఆకర్షణగా బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టినటు వంటి సంక్షేమ పథకాలు వివరిస్తూ ఫొటోస్‌ను ఏర్పాటు చేశారు. అనంతరం అయిజ మున్సిపాల్టీ లోని రూ.10లక్షలతో బుడగ జంగాల వారికి కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ సింగల్ విండో చైర్మెన్ రాముడు, బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు డా.వి.యం.అజయ్, వివిధ శాఖల చైర్మన్లు, వైస్ చైర్మన్లు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ ప్రజా ప్రతినిదులు, నాయకులు పాల్గొన్నారు.

నియోజకవర్గ రౌండ్ టేబుల్ సమావేశం



మగనూర్ : మక్తల్ నియోజకవర్గం లో మాగనూర్, కృష్ణ ఉమ్మడి మండలాల విద్యావంతుల రౌండ్ టేబుల్ సమావేశం బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి శంకరోల్ల రవికుమార్ ఆధ్వర్యంలో ఆదివారం మాగనూర్ లక్ష్మీన రసింహస్వామి టెంపుల్‌లో జరిగింది. ఉమ్మడి మండలాలకు చెందిన అనేక మంది మేధావులు, విద్యావంతులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. వక్తలు, రైతులు, విద్యార్థులు, ఉద్యోగులు, బీసీ కులాలకు సంబంధించిన అనేక సమస్యల పైన చర్చిం చారు. ముఖ్యంగా ఉమ్మడి మండలాల్లో పరిశ్రమలు లేకపోవడం వల్ల ఉన్నత చదువులు చదివిన విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు లేకపోవడం.. 11 ఎత్తిపోతల ప్రాజెక్టులు ఉన్నప్పటికీ వాటి నిర్వహణ లోపం వల్ల, నిర్లక్ష్యం వల్ల పనికిరా కుండా పోయా యని, దీనివల్ల పంట విస్తీర్ణం తగ్గి రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, వడ్లు నిలువ చేసుకో వడానికి స్థలాలు గాని గోడౌన్లు గాని లేకపోవడం కూడా చర్చించారు. విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు లేకపోవడం, పాఠశాలలు మొదలై మూడు నెలలు గడుస్తున్న పాఠ్యపుస్తకాలు, డ్రెస్సులు లేకపోవడం. గడినాడ కన్నడ విద్యార్థులకు రిజర్వేషన్ సమస్య కూడా చర్చించారు. కృష్ణా నది పక్కనే ఉన్న చాలా గ్రామాలకు త్రాగునీరు అందడం లేదు. రైతు రుణమాఫీ కొందరికే, కృష్ణ మండలంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ కూడా కట్టలేదు. ఉమ్మడి మండలాల్లో రోడ్ల పరిస్థితి మరీ అధ్వానంగా ఉందని ఇసుక మాఫియా వల్ల ఉన్న కొద్దిపాటి రోడ్లు కూడా తీవ్రంగా నష్టపోతున్నాయని తెలిపారు. నేరేడుగం ప్రాజెక్టు వల్ల ముంపు గ్రామాలలో ఇంకా 940 కుటుంబాలకు నష్టపరిహారం అందలేదు.. అంతే కాదు ప్రధానమంత్రి స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా మరుగుదొడ్ల బిల్లులు కూడా ఇవ్వడం లేదని, మహిళలకు గౌరవం దక్కకుండా చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. బీసీలకు లక్ష రుణం, కురువలకు గొర్రెల పథకం కొంతమందికే చెందిందని, వైద్య సదుపాయాలు కల్పించడం లేదని వక్తలు వాపోయారు.. సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పిటిసిలు గెలిచినప్పటికీ వాళ్లకి కూర్చుని పని చేసుకోవడానికి ఆఫీసులు కూడా లేవని వాపోయారు. ఈ కార్యక్రమంలో బీసీ మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి శంకరోల్ల రవికుమార్, సురేష్ మజ్జిగ, మాగనూరు కృష్ణ, నల్ల నర్సప్ప, పూజారి రాజు, కనకరాజు, శ్రీనివాస్, కృష్ణ అశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ పాలనను దించిననాడే.. ఈ ప్రాంతం అభివృద్ధి

- జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్



గట్టు : నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో గట్టు మండల కేంద్రం లో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ గడప గడపకు తిరుగుతూ ఇంటింటికి తిరిగి ప్రతి మనిషిని ఆత్మీయంగా పలకరిస్తూ, వారి కష్టాలను అడిగి తెలుసుకుంటూ ముందుకుసాగారు. రాబో యే ఎన్నికలలో ఓటు అనే ఆయుధంతో ఈ కుటుంబ పాలనను గద్దె దించాలని కోరారు. దశాబ్దాల కుటుంబ పాలనలో మండల కేంద్రమైన గట్టు ఏమాత్రం అభివృద్ధి చెందలేదని అన్నారు ఎక్కడికక్కడ సమస్యలు తాండవిస్తున్నావని సరైన రోడ్ల వ్యవస్థ, వీధిలైట్లు మురికి కాలువలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు స్థానిక ప్రజలు గొంగళ్ల రంజిత్ కుమార్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో గట్టు మండల అధ్యక్షుడు బలరాం నాయుడు, మహిళ నాయకురాలు మహాలక్ష్మి, ఉపాధ్యక్షుడు దయాకర్ నాయకులు అమరేష్, ఆలూరు వెంకట్రాములు, నరసింహ, శివన్న, కొండన్న, సురేష్ అమరేష్, పెంచికలపాడు ఆంజనేయులు, రాముడు, మహ్మద్ భాషా, కొత్తపల్లి జమ్మన్న గ్రామ ప్రజలతో పాటు .కన్వీ నర్ బుచ్చిబాబు, జిల్లా కార్యదర్శి లవన్న నాయకులు విష్ణు, తిమ్మప్ప చిన్న రాముడు, లక్ష్మన్న, నరసింహ, అశన్న, భూపతి, జగదీశ్, సర్వేశ్, బాస్ అంజి, రమేశ్, మద్దలబండ సవారన్న, నేతోని పల్లె తిమ్మప్ప, భీమనగౌడ్ అంజి, ఎల్లేష్, దస్తగిరి గౌడ్, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

మద్యం షాపుల డ్రాకు ఏర్పాట్లు పూర్తి

వనపర్తి : వనపర్తి జిల్లా పరిధిలోని 37మద్యం షాపుల డ్రా కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా మద్య నిషేధ అబ్కారీ అధికారి కే.ప్రభు వినయ్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని ప్రధాన మీటింగ్ హాల్‌లో కలెక్టర్ సమక్షంలో డ్రా తీయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. జిల్లాలోని 37షాపులకు గాను 1341దరఖాస్తులు వచ్చాయన్నారు. వనపర్తి స్టేషన్ పరిధిలో పతియేరు మద్యం షాపులకు 610దరఖాస్తులు వచ్చాయన్నారు. కొత్తకోట స్టేషన్ పరిధిలో 15షాపులకు గాను 554దరఖాస్తులు వచ్చాయన్నారు. ఆత్మకూరు స్టేషన్ పరిధిలో 5మద్యం షాపులకు 117దరఖాస్తులు అందాయన్నారు. దరఖాస్తుదారులకు వాహనాల పార్కింగ్ తాగునీరు వంటివి ఏర్పాట్లు చేశామని తెలిపారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి ఉదయం 10గంటలకు చేరుకోవాలని ఆయన సూచించారు.

పంది దాడిలో బాలుడికి గాయాలు

అయిజ : అయిజ మున్సిపాలిటీ కేంద్రంలో ఎస్సీ కాలనీలో నాలుగవ వార్డుకు చెందిన డీ.ఎర్రన్న కొడుకు బన్నీపై మధ్యాహ్నం పంది దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది. వివరాల్లోకి వెళితే.. బాలుని తల్లిదండ్రులు పొలానికి వెళ్లగా మధ్యాహ్నం అన్నం తిని ప్లేటు కడిగి చల్లడానికి బయటికి వెళ్లగా ఆ బాలునిపై పందులు అమాంతంగా దాడి చేసి ఒళ్లంతా తీవ్రంగా గాయపరిచాయి. ఈ విషయమై సీనియర్ దండోరా నాయకుడు ఆంజనేయులు తీవ్రంగా మండిపడ్డారు. మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు ప్రజలపై కుక్కలు, కోతులు, పందులు దాడులు చేస్తుంటే వారు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. వెంటనే అధికారులు పందుల యజమానులపై చర్యలు తీసుకొని బాలుడికి నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.

గుంటి వినోద్‌కు అవార్డు

వనపర్తి : వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన గుంటి వినోద్‌కు ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణలు జ్ఞాపికా, ప్రశంసా పత్రం, నగదు బహుమతిని అందజేశారు. తెలంగాణ ఫోటోజర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ భాష సంస్కృతిక శాఖ సౌజన్యంతో హైదరాబాద్ రవీంద్ర భారతిలో రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీ పోటీలో గుంటి వినోద్ సాగర్‌కు కేటగిరీ-3లో పల్లె అందాలులో కన్సోలేషన్ బహుమతి సాధించిన విషయం తెలిసిందే. కార్యక్రమంలో టీపీజేఏ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు జి.భాస్కర్, ముఖ్య నేతలు, ఫోటో జర్నలిస్టులు పాల్గొన్నారు.